# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 31, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ఆరోగ్యంపై అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



2లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పిస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదేశించారు. సమీకృత కార్యాలయంలో వైద్య ఆరోగ్యం పై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అసుపత్రిలో వైద్య నాణ్యమైన వైద్య సేవలు రోగులకు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు.



నేడు నరకచతుర్దశి, దీపావళి పండుగ, ధనలక్ష్మి పూజలు

వెలుగులతో కళకళలాడుతున్న గృహాలు

## చీకటి వెలుగుల రంగేళీ

# దీపావళి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అశ్వయుజ బహుళ అమావాస్యనాడు వచ్చేది దీపావళి. ధన త్రయోదశి నాగు బంగారం కొనడం, చతుర్దశినాడు మంగళ హారతులు, దీపావళి నాడు ధనలక్ష్మి పూజలు చేస్తారు. ఈ ఏడు గురువారం మధ్యాహ్నం చతుర్దశి ఉంటూ రెండు గంటల నుంచి అమావాస్య వస్తుంది. నేడే దీపావళి పండుగ, ధనలక్ష్మి పూజలు చేయనున్నారు. శుక్రవారం స్వాతి నక్షత్రంతో కూడి అమావాస్య ఉండడంతో నోములు నోచుకోనున్నారు. వ్యాపార గృహ ముదాయాల్లో పూజల అనంతరం టపాసులు కాలుస్తారు. ప్రతి ఇల్లు కొత్త అల్లుళ్లతో సందడిగా మారగా ఇంటిల్లిపాది పండి వంటలు తింటూ కబుర్లతో కాలక్షేపం చేస్తారు. పడిపోయిన కొత్తవి, పంచుకునే నోములు శుక్రవారం ఆచరించవ్చని పండితులు చెబుతున్నారు.

2లో..

### రైతులకు ధాన్యం డబ్బులు చెల్లింపులో


## జాప్యం లేకుండా చూడాలి



2లో...

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త : రైతులకు ధాన్యం డబ్బులు చెల్లింపులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సివిల్ సప్లై అధికారులు,వరి ధాన్యం కొనుగోలు ఏజెన్సీల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



### ధరణి అడ్డాగా

# భూమాఫియా

2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : భూమి ధరలు పెరిగే కొద్ది భూమాఫియా ఆగడాలు ఎక్కువ అవుతున్నాయి. ధరణిలో లోపాలు గుర్తించి వాటిని ఆసరాగా చేసుకొని భూతగాదాలకు తెరలేపుతున్నారు.ధరణి వల్ల గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా ప్రతిరోజు అనేక అక్రమ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో లోపాలు ఉన్నాయి.అని గుర్తించి మోఖాపై సమగ్ర విచారణలు చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కొత్త ఆర్ఓఆర్ చట్టంని ప్రవేశపెట్టబోతుంది.

మృతి చెందిన తహశీల్దార్ పేరున తప్పుడు పత్రాల జోరు

సర్వే నెంబర్ 154లో అక్రమ భూ దందాలు

ఇండ్ల స్థలాలను వ్యవసాయ భూములుగా మార్పు

జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించిన వైనం




# ధాన్యం డబ్బులు చెల్లింపులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలి





మొదటి పేజి తరువాయి...


పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. వడ్లను తప్ప, తాలు,తేమ, లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు చెప్పాలి అని సూచించారు.ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ/25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ 25 శాతం డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారింటీ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని అన్నారు.రైస్ మిల్లులకు ధాన్యం మొత్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుడా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.రైస్ మిల్లుల వద్ద ్హమామాలీలు కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిం స్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టి కీ తీసుకుని వెళ్లామని కలెక్టర్ మిల్లార్ల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, సివిల్ సప్లై డీఎం రజనీకాంత్, డీఎస్ఓ నర్సింగ రావు, డీసీఓ రామానుజాచారి, అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగారావు, ఉపాధ్యక్షుడు అశోక్ రావు, రా రైస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి అడ్డాగా భూమాఫియా


మొదటి పేజి తరువాయి...

అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో లోపాలు ఉన్నాయి.అని గుర్తించి మోఖాపై సమగ్ర విచారణలు చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కొత్త ఆర్ఓఆర్ చట్టంని ప్రవేశపెట్టబోతుంది.జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలలో భూ అక్రమాలు,రెవెన్యూలోధరణి లొసగులను ఆసరాగా తీసుకొని కొందరు అనేక భూ అక్రమాలకు పాల్పడుతున్నారు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కేంద్రంలోని గణేష్‌నగర్,8వ వార్డు,సర్వే నెంబర్ 154లో అసలేం జరుగుతోందని అక్కడి ప్రజలు అయోమయం చెందుతున్నారు.గణేష్‌నగర్‌లో ఎప్పుడో గత సుమారు 40 సంవత్సరాలు నుంచి నేటి వరకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఉన్నాయి.

**ఇట్టి భూమిని ధరణిలో వ్యవసాయ భూమిగా మార్పు ఏంటీ..?**



వివరాల్లోకి వెళితే అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ధరణి ఆర్ఎస్ఆర్ ఎక్స్టెంట్‌లో లొసుగులు గుర్తించిన సదరు వ్యక్తి పక్క ప్రణాళికతో జూన్ 30, 2023 సంవత్సరంలో ధరణి పోర్టల్‌లో ఇండ్ల స్థలాలు నుండి వ్యవసాయ భూములుగా మార్పు కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. అప్పటి తహశీల్దార్ (ప్రస్తుతం రిటైర్డ్ తహశీల్దార్)ను మచ్చిక చేసుకొని అట్టి భూమిలో ఎలాంటి ఇండ్ల స్థలాలు లేవని పూర్తిగా వ్యవసాయ భూమి కలదని సమగ్ర విచారణ చేయకుండానే పై ఉన్నత అధికారులకు తప్పుడు నివేదిక ఇచ్చారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా సదరు వ్యక్తి వద్ద ఒకే సర్వే నెంబర్ 154కు సంబంధించిన రెండు విరాసత్ కార్యవర్థనములు ఉన్నాయి.కాగా 2014 సంవత్సరంలో 20 గుంటలు భూమి పొందినట్లుగా అలాగే 2015లో 1 ఎకరం 20



గుంటల భూమి పొందినట్లుగా రెండు విరాసత్ కార్యవర్తనం సృష్టించారు.కాగా అందులో 2015 విరాసత్ కార్యవర్తనముతో ధరణిలో ఇండ్ల స్థలాల నుండి వ్యవసాయ భూములుగా మార్పు చేయడానికి గతంలో పనిచేసిన తహశీల్దార్‌ను మచ్చిక చేసుకొని ఇండ్ల స్థలాల నుండి వ్యవసాయ భూములుగా మార్పు చేయడం జరిగింది.సదరు వ్యక్తికి ధరణిలో వ్యవసాయ భూమిగా మార్పు కావడం జరిగింది.కాగా ఆ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల క్రితం అనేకమంది ఇల్లు కట్టుకోవడానికి కోసం పిల్లల భవిష్యత్తు కోసం పాట్లు కొనుగోలు చేసినారు.అంతే కాకుండా కొందరు ఇండ్లు నిర్మించుకోగా కొన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నాయి.సదరు వ్యక్తి ఖాళీ స్థలాలను ఆసరాగా చేసుకొని ఇతరులకు విక్రయిస్తూ రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నాలు చేయడంతో గతంలో ప్లాట్లు కొన్నవారికి తెలియడంతో ఆ ప్రాంతంలో భూతగాదాలు మొదలవుతున్నాయి.ఇట్టి విషయమై ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేసిన వారిపై తగు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు ఇట్టి సమస్యను ఉన్నతాధికారులు పరిష్కరించాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

# చీకటి వెలుగుల రంగేళీ దీపావళి

మొదటి పేజి తరువాయి...

**దీపావళి పండుగ వెనుక ఇతిహాసం..:** ద్వాపర యుగంలో ప్రాగ్జోతిష్యపురం రాజధానిగా నరకాసురుడు పరిపాలన చేస్తూ దేవ, మానవ జాతిని ఇబ్బందులకు గురిచేసేవాడు. ధర్మానికి భంగం కలిగించే పనులకు సహించని భూమాత, దేవతలు, ప్రజలు శ్రీకృష్ణుడికి విన్నవించుకుంటారు. కృష్ణుడు సత్యభామతో కలిసి అశ్వయుజ చతుర్ధశి నాడు నరకుడిని అంతం చేస్తారు. అది నరక చతుర్ధశి, నరకాసుర వదనాంతరం వచ్చిన సత్యభామ కృష్ణులకు అమావాస్య(చీకటి రోజు) నాడు ప్రజలు దీపాలను వెలిగించి మంగళ మారతులు, భాజా భజంత్రీలతో స్వాగతం పలుకుతారు. ఆనాటి నుంచి దీపావళిగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది.

**దీపాల వెలుగులు, టపాలసుల మోతలు...** దీపావళి అనగానే వివిధ ఆకృతుల్లో ఉన్న ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తారు. వరుసలుగా దీపాలు వెలిగించి ఆ కాంతుల మధ్య వెలిగిపోతున్న గృహాలను చూసుకొని మురిసిపోతారు. అమావాస్య తిథి లక్ష్మీదేవికి ఇష్టం కావడంతో దీపాలు వెలిగించి అమ్మ వారికి పూజలు చేసి ఆహ్వానిస్తే ధనలక్ష్మి కృప ఉంటుందని విశ్వాసం. పూజల అనంతరం వివిధ రకాల టపాసులను, బాంబులను చిన్నా పెద్ద తేడా లేకుండా కాల్చి ఆనందోత్సవాలతో పండుగ జరుపుకుంటారు.

**భారీగా పెరిగిన టపాసుల ధరలు...** జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో మంగళవారం దీపావళి టపాసులు, పూజా ద్రవ్యాలకొనుగోళ్ల సందడి నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో టాపాసుల అమ్మకాలు జరుగుతున్నాయి. నెల చివరి రోజులు కావడంతో బుధవారం రాత్రి నుంచే అమ్మకాలు జోరుగా సాగాయి. ధరలు పేలుతున్నా కొనక తప్పడం లేదని వినియోగదారులు అంటున్నారు. వినియోగదారులు తాహతుకు తగ్గట్లుగా కొనుగోలు చేస్తున్నారు. థౌజండ్ వాలా, ఫైథౌజండ్ వాలా సింగిల్, డబుల్ షాట్స్, రాకెట్స్, తారాజువ్వలు, సైరన్ టపాసులు, ఉల్లిగడ్డ, లక్ష్మీబాంబ్‌లకు గిరాకీ పెరిగింది. ఖర్చులు, రవాణా చార్జీలు పెరగడంతో ధరలు పెంచక తప్పడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. పూజాద్రవ్యాల సామాగ్రికి గిరాకీ పెరిగింది. పూలు, పండ్లు, పూజలకు, నోములకు కావాల్సిన వస్తువుల కొనుగోళ్లు బాగానే సాగుతున్నాయి.

# ఆరోగ్య అవగాహన కల్పించా పరీక్షలు నిర్వహించాలి



మొదటి పేజి తరువాయి...

సమీకృత కార్యాలయంలో వైద్య ఆరోగ్య పై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అసుపత్రిలో వైద్య నాణ్యమైన వైద్య సేవలు రోగులకు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు.ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు ఎయిడ్స్,టిబి కుష్ట తదితర కేసులపై కుణ్ణంగా చర్చించారు. కుష్ట నిర్ధారణకు కావాల్సిన కిట్లు మందులపై ఆరా తీశారు.జిల్లాలో మొత్తం టిబి కేసులు 831,ఎయిడ్స్ కేసులు 550 కుష్ట 14 కేసులు ఉన్నాయని జిల్లా వైద్యధికారి కలెక్టర్‌కు తెలిపారు.కేసులు ఎక్కడ నమోదు అవుతున్నాయి అని కారణాలు ఏమిటి నియంత్రణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. ప్రతి నెల సమీక్ష నిర్వహించి పురోగతి తెలుసుకోవాలని జిల్లా వైద్యధికారికి కలెక్టర్ ఆదేశించారు.సాంస్కృతిక కళాకారులతో విద్యాలయాలు రద్దీ ప్రాంతాలు జాతర ప్రదేశాల్లో వ్యాదులు రాకుండా ముందస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్ లో నిర్ధాణ పరీక్షలు చేయాలని అదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఎంహెచ్ఓ రాజగోపాల్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార ఘటనలో నిందితునికి 10 సంవత్సరాల జైలు, 50వేల జరిమానా

**పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త:** 2017వ సంవత్సరంలో ఎస్సీ మహిళను అత్యాచారానికి ఘటనలో నిందితునికి 10 సంవత్సరాల జైలు, 50వేల జరిమానా విధిస్తూ జడ్జి నీరజ తీర్పు నిచ్చారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గొల్లపల్లి గ్రామానికి చెందిన చెక్కల హరీష్ కుమార్ 2017వ సంవత్సరంలో ఎస్సీ బాధితురాలిని నమ్మించి, అత్యాచారం చేసిన కేసులో శిక్ష, జరిమానా విధిస్తూ జడ్జి తీర్పును ఇచ్చినట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ రావు తెలిపారు. ఈ కేసులో సాక్షులను కోర్టులో హాజరు పరిచి బాధితురాలికి న్యాయం చేసి, నేరస్తునికి శిక్ష పడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్స్‌ను ఎసిపి గజ్జి కృష్ణ అభినందించారు.

# యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి

**- రైతులు ఫర్టిలైజర్ షాపులో కొనే ప్రతీ వస్తువుకు రశీదు తీసుకోవాలి**

**- మైనర్లకు తల్లిదండ్రులు టూ వీలర్ వెహికిల్స్ ఇవ్వవద్దు**

**- న్యాయమూర్తి స్వప్నరాణి**

**పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త:** యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పెద్దపల్లి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కె.స్వప్నరాణి అన్నారు. పెద్దపల్లి న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అప్పన్నపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో లీగల్ ఎయిడ్ కౌన్సెల్ సభ్యులు శ్రీనివాస్, కోరండ్ల సంకీర్తన, పంగ శంకర్, లోక్ అదాలత్ మెంబర్ హనుమాన్ సింగ్, న్యాయవాదులు శరత్, తాని నరేష్, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి యువత చాలా వరకు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఈ మధ్య కాలంలో చాలా మంది నకిలీ విత్తనాలు వేసి పంటలు నష్టపోతున్నారని, రైతులు ఫర్టిలైజర్ షాపులో కొనే ప్రతీ వస్తువుకు రశీదు తీసుకోవాలని, రశీదు ఉన్నట్లయితే రైతు దానికి సంబంధించిన పరిహారాన్ని కోర్టు ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలని, అలాంటి ఎదురైతే ప్రజలు ప్రత్యక్షంగా కాకుండా పోలీసు వారికి దరఖాస్తు ఇస్తే చర్యలు తీసుకుంటారని తెలిపారు.



# మున్సిపల్‌లో డబ్బులు దుర్వినియోగం

**- ముఖ్యమైన విభాగాలలో ఔట్‌సోర్సింగ్,సీనియర్ అసిస్టెంట్లచే విధులు**

**-అనుమతులు లేకుండానే కార్మికుల నియామకం**

**-కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా**

**-35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీరఘు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపల్‌లో డబ్బులు దుర్వినియోగంతో పాటు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఇట్టి విషయమై త్వరలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తానని 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సి పల్ కౌన్సిల్ సాధారణ సమా వేశం బుధవారం జరిగిం దని ఎజెండాలో పొందు పర్చిన అంశాలపైన కొన్నింటిపైన అభ్యంతరాలు తెలియజేయడం జరిగిం దని అన్నారు. ఈ అంశాల పైన ఉన్నతాధికారి కలెక్టర్‌కు ధరఖాస్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. కమీషనర్ కారు మెయింటెన్స్ పేరిట, చెత్త సేకరణ వాహనాల డీజిల్ పేరిట ఎక్కువ మొత్తంలో డబ్బులు దుర్వినియోగం జరిగిందని, ఔట్ సోర్సింగ్, సీనియర్ అసిస్టెంట్లచే విదులు నిర్వహిస్తున్నారని, అనుమతులు లేకుం డానే కార్మికుల నియామకం జరిగినట్లు తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం పట్ల త్వరలో



కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని కౌన్సిలర్ జయశ్రీరఘు పేర్కొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కాగా చేపట్టాలి

**- స్పెషల్ ఆఫీసర్ రాంరెడ్డి**

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధీ, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసనసభ ఫిబ్రవరి 4, 2024 న తీర్మానించింది. అందుకుగాను కమలాపూర్ మండలంలో నవంబర్ 6 నుండి సమగ్ర సర్వే నిర్వహిస్తామని మండల ప్రత్యేక అధికారి రాంరెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని చేపట్టడానికి బుధవారం అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్నట్టు వంటి పంచాయతీల కార్యదర్శిలు, అంగన్‌వాడీ టీచర్, ఆశ వర్కర్, బిఎల్‌ఓ సిబ్బందికి బుధవారం మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇచ్చారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని ఏ విధంగా నమోదు చేయాలని, కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు మొదలగు అంశాల పైన ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపిడివో, ఎంపివో శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధీ, రాజకీయ అవకాశాలను మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడం అన్నారు. మండల కేంద్రంలో 120 మంది ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ ఆరు నుండి పదిహేను



రోజుల పాటు సర్వే చేపట్టిన తర్వాత మండల కేంద్రంలో కంప్యూటీకరణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే ను పక్కాగా చేపట్టాలని అన్నారు. మండలంలో దాదాపుగా పద్దెనిమిది వేల కుటుంబాలకు సమగ్ర సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి, ఎంపివో రవి, ఎంపిడివో బాబు, ఏపివో రమేష్, అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీని ఆదరించాలి

**- ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ నరేష్**

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టిల రాజ్యాన్ని స్థాపించడం కోసం ఆవిర్భవించిన ధర్మసమాజ్ పార్టీని ఆదరించాలని ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ నరేష్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మాన్యవార్ కాన్షిరాంల ఆశయాలు కొనసాగించడానికి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. వచ్చే నెల నవంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలను శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, అభిమానులు మహా సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నారం బాబు, గాజుల రవి, శంకరపట్నం మండల అధ్యక్షులు యమునూరి ప్రశాంత్, జిల్లాల సురేష్, మాతంగి అనిల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధీ, రాజకీయ, కుల సర్వే సమగ్ర కుటుంబ సర్వే పై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ అధికారులు పలువురికి సమగ్ర కుటుంబ సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఈడి, ఎస్‌సి కార్పొరేషన్, తహశీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ మహామ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ... సర్వే చేసేటప్పుడు ఎటువంటి దుష్ప్రచారాలు ప్రబలకుండా చూసుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఫామ్స్ అధికారులకు అందజేస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి ఫోర్స్ లేకుండా తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ అబ్దుల్ భారీ, పిఆర్ శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ నరేష్, శ్రీధర్, టిపిఓ, మేనేజర్ రాజిరెడ్డి, వాణి, భాస్కర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సర్వే పై అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి చేపట్టనున్న కుటుంబ సమగ్ర సర్వే పై బుధవారం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై అవగాహన కలిగి సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారితో పాటు మండల తహశీల్దార్ మునీందర్, ఎంపిడివో స్వాతి, ఎంపివో ప్రవీణ్, ఎంపివో విజయసింహ రావు తో పాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వివోలతో పాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కేశనపల్లిలో ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన అలువోజు వెంకటేష్ (24) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకటేష్ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. ఇదే క్రమంలో మంగళ వారం రాత్రి చిత్తుగా మద్యం సేవించి ఇంటికి వచ్చి వెంకటేష్, మద్యం మత్తులో ఇంట్లోని దులానికి చీరతో ఉరివేసుకొని ఆత మ్రహత్య చేసుకున్నాడు. తండ్రి అలువోజు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కట్టుకున్నవాడే కాలయముడయ్యాడు

**- అనుమానంతో భార్యను కడ తేర్చిన భర్త**

మల్లాపూర్, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన వెలుమల రమేష్, తండ్రి. చిన్న నర్సయ్య (35) పది సంవత్సరాల క్రితం అల్లీపూర్ గ్రామానికి చెందిన సునీత (26) తో వివాహం అయ్యింది. వారికి ఒక కూతురు (8), ఒక కొడుకు (6) కలరు. రమేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ దేశం వెళ్తా ఉంటాడు. రమేష్ సుమారు నెల రోజుల క్రితం దుబాయ్ నుంచి తిరిగి వచ్చినాడు. అప్పటి నుండి తన భార్య సునీతను ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందని తరచూ గొడవ పడుతూ తిట్టడం కొట్టడం చేస్తూ ఉండేవాడు. అయిన కూడా అతనికి అనుమానం తీరకపోవడంతో బుధవారం రోజున ఉదయం రమేష్ భార్యతో గొడవ పెట్టుకొని భార్యపై దాడి చేసి గొంతు పిసుకగా తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే ప్రాణం వదిలింది. మృతురాలి తండ్రి మందుల గంగరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి డీఎస్పి ఉమామహేశ్వరరావు, కోరుట్ల సీఐ సురేష్‌బాబు పరిశీలించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ – జగిత్యాల మార్గంలోని నూకపల్లి వరద కాలువ సమీపం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 35 నుండి 45 ఏళ్ళ వయసు గల వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

కాగా సదరు వ్యక్తిని కారు ఢీకొనడం వల్లే మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న మల్యాల సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకోని దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT : HYDERABAD**
**O.S.No. 472 of 2024**

Between :
**Narumanchi Sree Ramachandra Murthy,** S/o. N. Lakhsmi Narasimha Murthy, Aged about 54 years, Occ: Pvt. Employee, R/o.H.No.2-3-18/7, Tulasinagar, Golnaka, Amberpet, Hyderabad ...**Plaintiff**

And

**1. The Tahsildar,** (DUMALA) YELLAREDDYPET Mandal, RAJANNA SIRCILLA DISTRICT
**2. The Tahsildar,** (AKKAPALLY) YELLAREDDY PET Mandal, RAJANNA SIRCILLA DISTRICT
**3. All concerned ...Defendants**

**NOTICE TO CONCEREND PERSONS**

Whereas the plaintiffs have filed the above suit for declaration of legal heirs of late. NARUMANCHI LAKSHMI NARASIMHA MURTHY & NARUMANCHI @ CHIVUKULA SARASWATHI.in respect of suit schedule of property If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court on **25-11-2024 at 10.30 am** either in person or pleader, otherwise the suit will be determined in exparte.

**SCHEDULE OF PROPERTY**

All that the agricultural dry land in Sy.No. 107 admeasuring Ac.3-00 Gts., equivalent to 1-214 Hects situated at Dumala Village, Yallareddypet Mandal, Karimnagar District and bounded by:- **NORTH:** Agriculture land J Rathnakar, **SOUTH:** Agriculture land of P. Kamalakar Sarma, **EAST:** Way, **WEST:** Agriculture land of P. Kamalakar Sarma

AND

**SCHEDULE 'D' PROPERTY**

All that the agricultural dry land in Sy.No.160 admeasuring Ac.3-00 gts., Equivalent to 1-214 Gts., situated at Akkapalli Village, Yellaredypet Mandal, Karimnagar District and bounded by:- **NORTH:** Others Land, **SOUTH:** Sy.No.153, **EAST:** Land of Madugula Krishna Ramesh, **WEST:** Land of Gandikota Sri Venkata Prakash.

(Order of the Court)

**MEKALA DURGAIAH, Advocate**
***HIGH COURT OF TELANGANA***
OFF: Flot No; 228, 2nd Floor, L.P.T, Market, L.B.Nagar, R.R.District, Telangana-74 **Cell;-9948668713**
**Counsel for the Plaintiffs**




# ఆలయానికి రాజకీయ కమిటీలు..?

**-అధికార,ప్రతిపక్షాల వేరువేరు కమిటీల ఏర్పాటు..!**

**-ఇదేం చోద్యమంటున్న గ్రామస్తులు..**

రామగిరి-ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా పాటు పాల్సిన రాజకీయ నాయకులు ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు .గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి గత కొద్ది సంవత్సరాలుగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు,గ్రామస్తులు, సీనియర్ సిటీజన్స్‌లతో కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకుంటారు.ఈ కమిటీ ఆలయాల ఉత్సవాలతో పాటు,అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తుంది.కాని మండలంలోని నాగేపల్లి గ్రామంలో రాజకీయ నాయకుల ఆదిపత్యపోరు వల్లా వేరువేరుగా కమిటీలను ప్రకటించారు.బుధవారం నాగేపల్లి





గ్రామంలోని హనుమాన్ ఆలయంలో రెండు వేరువేరు కమిటీలను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలప్పుడు ఉండాల్సిన రాజకీయ వైర్యం ఎల్లప్పుడు మంచిది కాదని, పార్టీలకతీతంగా సమీష్టిగా ఉంటేనే గ్రామానికి,అందరికి మంచిదని గ్రామస్తులు అనుకుంటున్నారు.ఏదిఏమైనా రెండు కమిటీల ఏర్పాటు మండలంలో చర్చాంశనీయంగా మారింది.ఇప్పటికైనా రాజకీయాన్నీ పక్కకు పెట్టి సమీష్టిగా ఒకే కమిటీని కొనసాగిస్తారో లేక రెండు వేరువేరు కమిటీలతో ముందుకు సాగుతారో తెలియాల్సి ఉంది.

# బహిరంగంగానే మిల్లులకు తరలుతున్న పచ్చి ధాన్యం

**-ప్రభుత్వ మద్దతేమో 2320, మిల్లుకు అయితే 1900**

**-నీరు గారుతన్న ప్రభుత్వ ధాన్య కొనుగోలు కేంద్రాల తీరు**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు నత్తనడకన, నిర్లక్ష్యం తాండవిస్తోంది. కేంద్రాలలో కొనుగోల్లు జరపకపోవడంతో, జాప్యం పెరుగుతుందన్న కారణంతో ధర తక్కువే అయినప్పటికి సమీప ప్రైవేట్ మిల్లుకు పచ్చి ధాన్యం రోజుకు సుమారు ఇరవైకి మించి ట్రాక్టర్లలో ధాన్యం తరలుతుంది. ప్రభుత్వ మద్దతు ధర దేవుడెరుగు కానీ తక్కువ రేటు అయిన రూ: 1900 క్వింటాలు చొప్పున రైతులు బహిరంగంగా అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం రైతులకు కల్పించే క్వింటాలు ధర రూ: 2320 అందని ద్రాక్షగా మారిందని, కేంద్రాల్లో పోసిన కొనేవారు లేకపోవడం బాధాకరమని రైతులు అంటున్నారు. ఇప్పటికే చాలా వరకు ధాన్యం కేంద్రాల ఏర్పాటు ఆలస్యం ఆవడంచేత ప్రైవేట్ మిల్లుకు పచ్చి ధాన్యాన్ని తరలించి సొమ్ము రైతులు చేసుకుంటున్నారు. కేంద్రాలలో విక్రయించే సొమ్ముకు, ప్రైవేట్ మిల్లులకు అమ్మే ధాన్య ప్రయాణ ట్రాన్స్‌పోర్టు ఖర్చులు కూడా ఎక్కువే అయిన



ప్పటికి వర్షాల భయం, సకాలంలో కేంద్రాల్లో డబ్బులు ఇస్తారో ఇవ్వరేమోనని భయంతో తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధరతో నష్ట పోతున్నప్పటికి ప్రైవేట్ మిల్లుకు గత్యంతకం లేక ధాన్యం అమ్ముకోవల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త



రూ. 18వేల వందల కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు గానూ పట్టణంలో బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని మన ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10నెలల్లోనే రూ. 18వేల 5వందల కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్‌సీని ఒప్పించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుండి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్ష యొక్క వాదనలలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్‌సీ తిరస్కరించడం ఇదే మొదటి సారియని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరామని, ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, మాజీ స్పీకర్‌మధుసూదనాచారిలు పాల్గొని ప్రజల తరుపున వాదనలను గట్టిగా వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మించిన నిర్మాణం తొలగింపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన గల రోడ్డును అనుమతి లేకుండా ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాన్ని ఆర్డీఎంఏ వరంగల్ కోర్టు ఉత్తర్వుల ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్‌మెంట్ టీం కూల్చివేశారు. టీజీ-బిపాస్ ద్వారా అనుమతి పొందిన భవన య యాజమానులు తప్పనిసరిగా అనుమతించిన ప్లాన్ ప్రకారం నిర్మించాల్సిందిగా, మున్సిపల్ పర్మీషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే 2019మున్సిపల్ చట్ట ప్రకారం టీజీ-బీపాస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇట్యాల వెంకటకిషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం

పెగడపల్లి అక్టోబర్ 30, ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పెగడపల్లి తహసీల్దార్ రవీంధర్‌కు బుధవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయి పడ్డ నాలుగు డిఎలు, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులు, పిఆర్‌సీ కమిటి రిపోర్టు తెప్పించుకొని ఆమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు నేదరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి తీగల శ్రీనివాస్, ఉపాధ్యాయ నాయకులు బాబు,మంద నరేష్ తదితరులు ఉన్నారు.

## నూతన ఆర్డీఓగా జివాకర్‌రెడ్డి బాధ్యతలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారిగా ఎల్.జివాకర్‌రెడ్డి బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. కోరుట్ల రెవెన్యూ డివిజినల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ ఎల్.జివాకర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర రెవెన్యూ డిపార్ట్ మెంట్ గత రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓకు కోరుట్ల తహశీల్దార్ వెంకటకిషన్, రెవె న్యూ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించారు.

## భజన మందిర నిర్మాణ పనుల పరిశీలన

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంలోని నాగారాం శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కోరుట్ల మాజీ ఎమెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూజలు నిర్వహించుకున్నారు. టీటీడీ బోర్డు మెంబర్‌గా వ్యవహరించిన సమయంలో ఆలయానికి రూ. 10లక్షల నిధులు కేటాయించగా అట్టి నిధులతో నిర్మిస్తున్న భజన మందిర పనులను విద్యాసాగర్‌రావు, మాజీ జడ్పీచైర్మెన్ దావ వసంతలు పరిశీలించారు. అనంతరం రాయికల్ పట్టణ, మండల ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతంపై చర్చించి రాయికల్ మండల అభివృద్ధి కేవలం కవితక్కతోనే సాధ్యమైందని, రానున్న రోజుల్లో కూడా ఇదే స్పూర్తితో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు కలిసికట్టుగా పోరాడాలన్నారు. టీటీడీ ద్వారా జగిత్యాల నియోజకవర్గంలోని పలు ఆలయాలకు నిధులను మంజూరీ చేయించిన విద్యాసాగర్‌రావు, సహకరించిన మాజీ జడ్పీచైర్మెన్ దావ వసంతసురేష్‌లను ఘనంగా సన్మానించి, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో టోర్నమెంట్

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపల్లి గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల అండర్-14బాల, బాలికల ఖోఖో టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిలా ల్లకు చెందిన బాల, బాలికల జట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటూ క్రీడలు ఎంతో అవసరమని క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. బాలుర విభాగంలో ప్రథమ స్థానం పెద్దపల్లి జిల్లా, ద్వితీయ స్థానం జగిత్యాల జిల్లా, బాలికల విభాగంలో ప్రథమ స్థానం జగిత్యాల జిల్లా, ద్వితీయ స్థానం కరీంనగర్ జట్లు గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, బచ్‌పన్ స్కూల్ కరస్పాండెంట్ నవీన్‌రెడ్డి, ఎనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, రవి, మమత, భూమేష్, నాగరాజు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాంనాయక్, పెటా అధ్యక్ష, కార్యదర్శులు విశ్వప్రసాద్, అశోక్, పీఈటీ లక్ష్మణ్, పీడీలు రవీందర్, రవి, రాజు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- వ్యవసాయ పనులు వదిలేసి కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రైతు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం జగిత్యాల కోర్టు గత ప్రభుత్వం రైతన్నలపై పెట్టిన కేసులు భాగంలో వరిధాన్యం, పాడి పశువులు వ్యవసాయ పనులు అన్ని వదిలి కోర్టు చుట్టూ తిరుగడం ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. రైతు శ్రేయస్సు కోరు ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నపై పెట్టిన అక్రమ కేసులను పునరాలోచించి కేసులను ఎత్తివేసి మాపై కనికరించి రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతన్నలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతన్నలు మాట్లాడుతూ వరిధాన్యం కల్లాల్లో ఉన్న సమయంలో వనరుడు కన్నీరు చేస్తే ఆరుగాలం పండించిన పంట భూమి పాలు అవుతుందని, వ్యవసాయ క్షేత్రంలో రైతు కూలీలను వదిలి రైతన్నలకు కోర్టు చుట్టూ దింపడం మంచిది కాదని అన్నారు. జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, ఐల్నేని సాగర్ రావు, నేరెళ్ల



భూమారెడ్డి, బి. మల్లయ్య, తీపిరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఐలేనీ విక్రమ్‌రెడ్డిగోలి జనార్ధన్‌రెడ్డి, నోముల రాజగోపాల్‌రెడ్డి, మండల గోపాల్‌రెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డిలు ఉన్నారు.

# మన్నెగూడెం పల్లగుట్ట దేవాలయాలకు భారీ ఎత్తున విరాళం

**-అందించిన మాజీ సర్పంచ్ తేలు నరేష్**

**భీమారం, ప్రభాతవార్త :** మన్నెగూడెం పల్లగుట్ట పైన నాలుగు నూతన ఆలయాలు గణపతి ఆలయం, రామాలయం, వేణుగోపాల స్వామి ఆలయం, అయ్యప్ప స్వామి ఆలయాలు నిర్మించడం జరుగుతుంది. నాలుగు ఆలయాలు మొత్తం మన్నెగూడెం, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల విరాళాలతో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు ఎనభై శాతం పూర్తి అయి ప్రారంభోత్సవానికి దగ్గరలో ఉన్నాయి. ఇప్పటికే మూడు సంవత్సరాల క్రితం ఒక లక్ష పది వేల రూపాయలు ఇచ్చిన మన్నెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తేలు నరేష్, మానసలు తమ కుమారుడు రిస్వంత్ పుట్టినరోజును పురస్కరించుకొని మరోకసారి బుధవారం నాలుగు లక్షల ఆరు వేల రూపాయలు విరాళం అందించారు. రిస్వంత్ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా నరేష్ ఐదు లక్షల పదహారు వేల రూపాయలు భారీ విరాళాన్ని ఇచ్చినట్లుగా



తెలిపారు. ఈ కార్యక్రమంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, గ్రామ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మెన్ అతీఫ్‌ను సన్మానించిన పోరండ్ల గ్రామ ప్రజలు

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :**



జగిత్యాల మండల రూరల్ గ్రామం పోరండ్ల గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా లైన్‌మెన్‌గా విధులు నిర్వహించి ఇటీవలే ట్రాన్స్ఫర్ అవడం వలన జగిత్యాలకు వెళ్లిన లైన్‌మెన్ ఎండి అతీఫ్‌ను బుధవారం పోరండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు వచ్చినా తొందరగా స్పందించి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూసారని లైన్‌మెన్ గ్రామానికి అందించిన సేవలు గాను గ్రామం తరపున ఈ సందర్భంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. పోరండ్ల గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో పూర్తి స్థాయి విధులు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

## దేవాలయంలో వైభవంగా లక్ష్మీపూజ కార్యక్రమాలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**



దీపావళి పండుగ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో గల అద్దాల మండపంలో బుధవారం లక్ష్మీ పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అర్చకులు, వేద పండితులు లక్ష్మీ సూక్తం, పురుషసూక్తంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిటిసి మారు గంగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కల్వకుంట్ల విద్యాసాగర్

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్‌కు చెందిన మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి ఇటీవల హత్యకు గురి కాగా వారి స్వగృహంలో వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, వెంట మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్, మాజీ ఎఎంసి చైర్మన్ శీలం ప్రియాంక, ప్రవీణ్, రూరల్ మండల సమన్వయ కమిటీ నాయకులు పడిగేల గంగారెడ్డి, ఆసిఫ్, అర్జున్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన నాయకులు స్వామిరెడ్డి షఫీ తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్‌కు రేచపల్లి విద్యార్థి భూక్య శ్రీచరణ్

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన భూక్య శ్రీచరణ్‌నాయక్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడలకు ఎంపికైనాడు. భూక్య శ్రీచరణ్‌నాయక్ జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ వేణి టాలెంట్ స్కూల్ 9వ తరగతి అభ్యసిస్తున్నాడు. జగిత్యాల నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పాఠశాలల క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచిన అండర్ 17 బాలుర విభాగం బాస్కెట్‌బాల్ క్రీడకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కొంగల రవీందర్‌రెడ్డి తెలిపారు. నవంబర్ 2 నుండి సముద్రం మహబూబ్‌బాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. శ్రీచరణ్‌ను పాఠశాల కరస్పాండెంట్ కొంగల రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రేచపల్లి గ్రామస్తులు అభినందించారు.

# జగిత్యాల వార్త

## వంగ మహేందర్‌రెడ్డిని గెలిపించండి

**-పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



పిఆర్టీయుటిఎస్ బలపరిచిన కరీంనగర్ మెదక్ అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్‌రావు, యాళ్ల అమర్నాథ్‌రెడ్డి కోరారు. భీమారం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపేటలో పదవి విరమణ పొందుతున్న మెండు మహేందర్‌రెడ్డి ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు నవంబర్ ఆరో తేది వరకు ఓటు నమోదు చేసుకోవాలని వారు కోరారు. వివిఎంఆర్ ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిపేద విద్యార్థులకు కోసం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కనిపించిన వంగ మహేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మెండు మహేందర్‌రెడ్డి సేవలను వారు కొనియాడారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, పిఆర్టీయు టిఎస్ మండల బాధ్యులు గంగాధర్, ప్రవీణ్, లింగారెడ్డి, శ్రీనివాస్, రత్నాకర్, రాజ్‌గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి బేబీ చైర్స్ కుర్చీలు ఉచిత పంపిణీ

**జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :**



జగిత్యాల మండల పరిధిలోని కిష్టంపేట గ్రామం అంగన్వాడీ కేంద్రానికి క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్ క్రెడిట్ యాక్సెస్ గ్రామీనకోట లిమిటెడ్ ఏరియా మేనేజర్ రెళ్ల చంద్రశేఖర్ రమేష్‌బాబు మాట్లాడుతూ అంగన్వాడీ చిన్నారులకు 20 బేబీ చేర్స్ నాలుగు కుర్చీలు రెండు జామ కాణాలు ఉచితంగా పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు మంచి అలవాట్లు నేర్పితే వారి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఎంపిక చేసి ఈ వస్తువులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మమత సూపర్వైజర్ రాధా సెక్రెటరీ వేణుగోపాల్, టీచర్స్ బేగం అన్నపూర్ణ, స్పెషల్ ఆఫీసర్ గణేష్, బ్యాంక్ మేనేజర్ అంకుష్, ఏరియా మేనేజర్ రేల చంద్రశేఖర్, రాంబాబు ఫీల్డ్ ఆఫీసర్ రంజిత్ ఎస్కై రాకేష్, ఎం. జ్ఞానేశ్వర్, జి. రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దీపావళి సందర్భంగా స్వీట్ బాక్స్ పంపిణీ

**పాలకుర్తి, ప్రభాత వార్త:** దీపావళి సందర్భంగా కేశోరాం సిమెంట్ యాజమాన్యం కార్మికులకు ఉద్యోగులకు, అధికారులకు స్వీట్ బాక్స్ లను పంపిణీ చేసింది. ప్రతి సంవత్సరం యాజమాన్యం దీపావళి పండుగ నేపథ్యంలో ఈ స్వీట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుంది. గుర్తింపు కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భయ్యపు మనోహర్ రెడ్డి, దాడి మహేష్ పర్యవేక్షించగా కాంట్రాక్ట్ కార్మికులకు అధ్యక్షులు కౌశిక హరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ అందజేశారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

మల్లాపూర్, ప్రభాతవార్త:



జిల్లాలో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులందరూ ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై అంగన్వాడీ, ఆశా వర్కర్, పంచాయితీ సెక్రటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమాని ఇంట్లో వారి వివరాలు పక్కాగా నమదు చేయాలని, గ్రామాల్లో విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క ఆఫీసర్ 150 నుండి 200 వరకు ప్రతి రోజు ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరించాలని సర్వే అయిన ప్రతి ఇంటికి ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. నవంబర్ 1 తేదీ ఉదయం నుండి ప్రతి ఒక్కరూ గ్రౌండ్ లెవెల్లో సర్వేని ప్రారంభించాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ దరఖాస్తు పత్రంలో 56 ప్రశ్నలతో కూడిన పత్రం ఉంటుందని, కావున దీనికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇచ్చిన బుక్లెట్ ఆధారంగా కోడ్ పద్ధతిలో కుటుంబ నిర్ధారణ వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సీరియల్ నెంబర్ ఆధారితంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే నివేదికను జిల్లా వారీగా ఏ రోజు కారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయితీ అధికారి రఘువరన్, తహశీల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పక్కాగా చేపట్టాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసనసభ ఫిబ్రవరి 4, 2024 న తీర్మానించింది. అందుకుగాను బోయినిపల్లి మండలంలో నవంబర్ 6 నుండి సమగ్ర సర్వే నిర్వహిస్తామని సిఈవోయస్ వినోద్ అన్నారు. బుధవారం ఎన్యూమనేటర్స్, సూపర్వైజర్స్ టిటిటి ఉపాధ్యాయులచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భీమా జయశీల, నారాయణ రెడ్డి, తహశీల్దార్, ఎంపిడివో శ్రీధర్, మండల ఎఈలు, మండల హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు, ఐకెపిఏపియం, ఐసిడిఎస్ సిబ్బందిలు, ఏపిఓ సబిత, మండల పరిషత్ సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన పై ఇంటింటి సర్వే పై ఎన్యుమరేటర్లకు శిక్షణ

ఓదెల, ప్రభాత వార్త:



నవంబర్ 6 నుండి సోషల్, ఆర్థిక, ఉపాధీ, విద్య, రాజకీయ అంశాల వారీగా చేపట్టబోయే కులగణన లో భాగంగా ఇంటింటి సర్వే పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారిణి కె. సంధ్య ఎన్యూమరేట్లకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కె. సంధ్య మాట్లాడుతూ... ప్రతి గ్రామపంచాయతీకి 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్ ఇంటింటికి సర్వే కొనసాగిస్తారని అన్నారు. రేషన్ కార్డు లేని వారి ఇంటిని వారి వివరాలను కూడా అందులో పొందుపరచాలని, అలాగే సర్వే చేసిన ప్రతి ఇంటికి ఒక నెంబర్ కేటాయిస్తూ పోస్టర్ అంటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో తిరుపతి, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపివో ఎండి. షబ్బీర్, సర్వే సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:

జాతీయ పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఓదెల మండలంలోని మడక గ్రామంలో బుధవారం దళిత కాలనీలో జాతీయ పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బి. యాకన్న మాట్లాడుతూ.... జాతి, కులం, మతం గాని వివక్షత లేకుండా సమాజంలో అందరూ సమానులే అనే ఆలోచన అందరికి కలగాలని, అలాగే దళితులను ఎవరైనా కించపరిచినట్లైనా వారి హక్కులను కాలరాస్తున్న అటువంటి సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని, వారిపైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది,గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి, దళిత సంఘాల నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## గోవులను పూజిస్తే సకల దేవతల ఆశీర్వాదం దక్కుతుంది

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో బుధవారం సామూహిక గో పూజా నిర్వహించగా రామాలయ భక్త మండలి, హిందూవాహిని ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా గోమాత పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు అభిషేకం చేయించి పట్టు వస్త్రాలు సమర్పించి పూలదండలు వేసి నైవేద్యాలు పెట్టి గో ప్రదక్షణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గోమాత అంటే సర్వ దేవతలు కొలువైనట్లు ఉంటాయని అందుకే గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినంత ఫలితం దక్కుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా గో సేవా జిల్లా ప్రముఖ్ మల్లేశం, దేవపల్లి, కంద కార్యవాగ్ పట్టు సదయ్య, మాజీ ఎంపిటిసిలు లక్ష్మి చిన్నస్వామి, ముత్తయ్య, రామచంద్రం, శాతల్ల కుమార్, దాత రాకేష్, దొంగారి శంకర్, వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాశి సీడ్స్ పత్తి ప్రదర్శన క్షేత్రం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ తిప్పాపూరం గ్రామానికి చెందిన నీలం శ్రీనివాస్ అనే రైతు చేనులో రాశి స్విఫ్ట్ బిజి 2 రకం పై అవగాహన కల్పిస్తూ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి ఇచ్చే పత్తి రకం అని, అలాగే పచ్చ దోమ, తెల్ల దోమ, పెను బంక, తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ఆర్‌బిఎం ప్రదీప్, టిఎస్ఎం వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ప్రవేశపెట్టిన రాశి షిఫ్ట్ రకం అన్ని నెలలకు అనుకూలమైన రకం అని, తక్కువ రోజుల్లో పంట చేతికి వస్తుందని, ఆకు సైజు చిన్నగా ఉండడం వలన అధిక వర్షాలు పడిన కాయ కుళ్ళిపోకుండా ఉంటుందని, ఆకుల పై ముల్లు ఉండడం వలన తెల్ల దోమ, పచ్చ దోమను సమర్థవంతంగా తట్టుకుంటుందని, అదే విధంగా ముందు క్రాప్ రావడం వలన నవంబర్, డిసెంబర్ లో వచ్చే గులాబీ రంగు పురుగును తప్పించుకుంటుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అధిక దిగుబడిని పొందాలనుకుంటే రాశి షిఫ్ట్ రకాన్ని పెట్టాలని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ ఆర్‌బిఎం ప్రదీప్ కుమార్, టిఎస్ఎం వెంకట రమణ రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ జనార్దన్ రెడ్డి, కార్తికేయ, డీలర్లు, పిఓలు శ్యామ్, రాజశేఖర్ రెడ్డి, రాజేష్, చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న 350 మంది రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో కోచ్ గా నర్సింగాపూర్ వాసి

వీణవంక, ప్రభాత వార్త:



సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక గురుకుల డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోతరవేన దేవిక ను కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఖోఖో కోచ్ గా ఖోఖో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ రావు ప్రకటించినట్లు బుధవారం ఆమె తెలిపారు. తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలబాలికలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఖోఖో పోటీలు నిర్వహించారు. కాగా ఫిజికల్ డైరెక్టర్ దేవిక ను జిల్లా కోచ్ గా నియమించబడ్డారు. ఈ నియామకం పట్ల అధ్యాపకులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కాగా ఈనెల 28,29,30 తేదిలలో బాలబాలికలకు పోటీలు నిర్వహించారు.

## ఓదెలలో ధన్వంతరి జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల కుల దైవమైన వైద్య నారాయణ భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతి సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య నారాయణ భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... పూర్వం నాయి బ్రాహ్మణుల వైద్య గురువు ధన్వంతరి అని, పూర్వం నాయి బ్రాహ్మణులు మంత్ర సంతానం వైద్యం, వాయిద్యం వాయించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి, రిటైర్డ్ తహశీల్దార్ క్యాదర్ సూత్రాల రాజేశం, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు కనికిరెడ్డి సతీష్, చెరుకు తిరుపతి, ఏంబాడి మల్లేష్, దాసరి శంకర్, సంఘం చెరుకు తిరుపతి, గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి, వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదానందం, కాసర్ల స్వామి, సంఘం నాయకులు సూత్రాల పోశాలు, చెరుకు సదయ్య, చెరుకు శంకరయ్య, సూత్రాల నర్సయ్య, చెరుకు సదానందం, సూత్రాల వెంకటేశ్వర్లు, చెరుకు శ్రీనివాస్, చెరుకు మహేష్, సూత్రాల నాగనందం, శ్రావణ్, నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పై శిక్షణ తరగతులు

పాలకుర్తి, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సమగ్ర సర్వే పై బుధవారం రైతు శిక్షణ కేంద్రంలో మండల తహశీల్దార్ ఎంపిడివో శికళ పంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు, ఇతర సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి సూపర్వైజర్, ఎన్యుమరేటర్స్ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వేలో భాగంగా ఇంటి యజమాని కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి సూపర్వైజర్ మూడేసి గ్రామాలు, ఎన్యుమరేటర్స్ 10 గ్రాముల చొప్పున వివరాలను సేకరించాలని వివరించారు. ఏపివో సుదర్శన్ తో పాటు ఐకెపి, ఏపివో సదానందం, ఉపాధీ హామీ ఏపివో రాజ కొమురయ్య తో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

### -మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. ఐకేపీ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కోళ్లమద్ది, కొత్తపల్లి, నర్మాల, లింగన్నపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కల్గకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ధాన్యానికి ప్రభుత్వం విధించిన మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు ఎనుగు కేశవరావు, రాజు, అక్కపల్లి బాలయ్య, నాయకులు రంగారావు, లచ్చయ్యలతో పాటు పలువురు నాయకులు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి 12 అంశాలతో మున్సిపల్ తీర్మానం

### మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్ అభివృద్ధికి 12 అంశాలతో మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం బుధ వారం మున్సిపల్ సమావేశంలో చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. ఈ సందర్భంగా 12 అంశాలతో పొందుపరిచిన ఎజెండా తీర్మాణం సాధరాణ సమావేశంలో కౌన్సిలందరు అమోదం తెలుపడం జరిగిందని అన్నారు. పారిశుద్య సేవల



నిర్వహణలో మాన్యువల్ స్లీపింగ్ మిషన్లు కొనుగోలు ట్రాక్టర్లు, ఆటోలు స్లీపింగ్ మిషన్ ఇతర వాహనాలు మరమ్మత్తులకు శానిటేషన్ ఇతర విభాగలలో పని చేస్తున్న వాహనాల ట్రకింగ్ ఏర్పాటుకు 12లక్షల 60వేల రుపాయలు నిధులు కేటయించుకోవడం జరిగిందని అన్నారు. 13 లక్షలతో నీటి సరఫరకు అవసరమగు రిపేర్లుకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు,కోఆప్షన్లు సభ్యులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అన్నదాతల విలవిల

### -కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అకాల వర్షానికి అన్నదాతలు విలవిలలాడుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దవడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో బుధవారం కురిసిన భారి వర్షానికి పలు కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యం తడిసి ముద్దయింది. అకస్మాత్తుగా కురిసిన వర్షానికి రోడ్డుపై ఆరపోసిన వరి ధాన్యం వర్షానికి కొట్టుకపోయింది. అకాలంగా భారి వర్షం కురుస్తుందని రైతులకు ముందస్తుగా తెలువకపోవడం పలు కొనుగోలు కేంద్రాలకు విక్రయించడానికి తీసుకొచ్చిన వరి ధాన్యం తడిసిపోయింది. తడిసిన వరి ధాన్యం ఎండడానికి ఎంత శ్రమించాల్సి వుస్తుందోనని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షానికి జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# మత్తు పదార్థాల నివారణపై సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శన

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు యువకులు బానిస కావద్దని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలపై, తడి చెత్త పొడి చెత్త వేరే చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులున్నారు.

# పుచ్చకాయపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం

### -కళాకారుని నైపుణ్యం

### -సీఎంపై అభిమానాన్ని చాటుకున్న సంతోష్‌చారి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పుచ్చకాయపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని చెక్కి ఒక కళాకారుడు తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్‌చారి వడ్రంగి కళాకారుడు బుధవారం పుచ్చకాయపై సీఎం చిత్రాన్ని చెక్కి తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్రపటాన్ని చెక్కి కేటీఆర్‌కు అందించారు, ఇంతటి కళానైపుణ్యం కల్గిన కళాకారుడు సంతోష్‌చారిని పలువురు అభినందిస్తున్నారు.

# గండిలచ్చపేట యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

### - ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట యూత్ ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఊరి చుట్టూ పక్కల రోడ్డు మూలమలుపుల వద్ద ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను బుధవారం తొలగించారు. సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన గండిలచ్చపేట యూత్‌ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాను, ప్రశాంత్, అనిల్, రమేష్, దినేష్, అజిత్, వినయ్, అజయ్, భరత్, అంజి తదితరులున్నారు.




# కేసిఆర్ కేటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యుత్ చార్జిలు విద్యుత్ భారాన్ని పడకుండా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటిఆర్ ఈఆర్‌సి సమావేశంలో చర్చిండంతో బిఆర్ఎస్ పోరాటంతో ప్రభుత్వం విద్యుత్ చార్జిలు పెంచకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. బుధవారం పట్టణంలోని కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాన్ని అంబెద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. విద్యుత్ భారం 18500 కోట్లు పడకుండా అపడంలో బిఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమ్యంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, జిందం చక్రపాణి, పడేగల మానసా,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపా అధ్వర్యంలో స్టడి మెటిరియల్స్ పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ పాఠశాలలోని పదవతరగతి 25 యంది విద్యార్థులకు గోపా సంఘం అధ్వర్యంలో స్టడి మెటిరియల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతి పరీక్షల్లో అత్యుత్తమ పలితాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, నాగరాజు, లక్ష్మణ్, ఈసి మెంబర్ ముత్తయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ శుభోదయం పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శుబోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీని వాస్ యాదవ్ మాట్లా డుతూ నరకాసుర అనే రాక్షసుడ్ని సత్యభామ చంపడం మూలంగా దీపావళి పండుగ జరుపు కోవడం జరుగు తుందని తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుసని, ఇది అత్యంత ఉత్సాహంగా జరుపుకునే పండగని, విజయానికి సంకేతంగా జరుపుకునే పండగని, చెడును పారద్రోలి మంచిని స్వీకరించాలని సంకేతమిచ్చేటువంటి పండగని తెలిపారు. విజయానికి సంకేతంగా టపాసులు పేల్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ప్రైమరీ ఇన్‌ఛార్జి పద్మశ్రీ, కవిత, వాణి, సరిత, కీర్తన, సందీప్, శిరీష, సత్య, పిఈటి ప్రణయ్ తదితరులున్నారు.

# కస్తూర్భా విద్యార్థుల అస్వస్థతకు కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్‌కు బిఆర్ఎస్ ముత్తారం మండల నాయకుల వినతి

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఈ నెల 27న 53 మంది విద్యార్థులకు తీవ్రమైన దగ్గు రావడంతో అస్వస్థతకు గురి కాగా కారకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా, కారణాలను తెలియకుండా తప్పుదోవ పట్టించి, అందుకు బాధ్యులైన వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆరు, ఏడు తరగుతులు, కొందరు ఇంటర్ విద్యార్థులతో హాస్టల్ ఆవరణలో గల గడ్డిని తొలగింపజేయించారని, అయితే ఆ గడ్డికి రెండు రోజుల క్రితమే గడ్డి మందు స్ప్రే చేయడంతో గడ్డిని తొలగించిన విద్యార్థులు గడ్డి మందు కారణంగా అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ విషయాన్ని తెలియకుండా చేసి వివిధ కారణాలను చూపుతూ మెరుగైన చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులలో ముగ్గురి పరిస్థితి విషమంగా మారిందని, దాని కారణంగానే వారిని హైదరాబాద్‌కు తరలించాల్సి వచ్చిందని, విద్యార్థులతో ప్రమాదకరమైన గడ్డి మందు స్ప్రే చేసిన గడ్డిని తొలగింపజేయించి అసలు కారణాన్ని దాచి పెడుతున్నారని, ఇందుకు కారణమైన బాధ్యులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.



# పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదు

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

## - ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే వ్యక్తిత్వానికి కాదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన ఎఎస్ఐ పున్నం చాంద్, ఎఆర్ ఎస్ఐ కె.సమ్మయ్యలను వారి కుటుంబ సభ్యులతో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలని, పదవీ విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ పోలీసు శాఖ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, సిసిఎస్ ఎసిపి వెంకట స్వామి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు దామోదర్, వామనమూర్తి, సంపత్, శ్రీనివాస్, మల్లేశం, ఇన్‌స్పెక్టర్ కృష్ణ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులున్నారు.



# విండోలు బలోపేతమైతేనే రైతులకు మేలు..

## నుస్తూలాపూర్ పెట్రోల్ బంక్‌ను పున: ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ( సింగిల్ విండోలు) ఆర్థికంగా బలోపేతమైనపుడు రైతులకు మరింత మేలు జరుగుతుందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ గ్రామంలో సింగిల్ విండో ఆద్వర్యంలో పెట్రోల్ పంపు నుంచి రిటైల్ అవుట్‌లెట్ ను ఆయన జిల్లా సహకారకేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరి రవిందర్ రావుతో కలిసి పున: ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారణ మాట్లాడుతూ సింగిల్ విండోల అభివృద్ధిలో సంఘ సభ్యులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ బంక్ విజయవంతంగా నడిస్తే సింగిల్ విండో ఆర్థికంగా బలోపేతం అవుతుందని, తద్వారా సంఘ సభ్యులైన రైతులు ప్రయోజనం పొందగులుగుతారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వాహనదారులు, ట్రాక్టర్ యజమానులు, సంఘసభ్యులు ఈ బంక్ ఇంధనం వాడాలని ఆయన కోరారు. సంఘ భవన నిర్వాణానికి అవసరమైన స్థల సేకరణ, భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కా్రయక్రమంలో కేడిసీసీడైరెక్టర్ అలువాల కోటీ, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవిందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరినర్సింహరెడ్డి, బుధారపు శ్రీనివాస్, బండారి రమేష్, ఎస్ కొండల్‌రావు, , చిరంజివి, ఆశిక్ పాషా సింగిల్‌విండో అధికారులు, డైరెక్టర్లు తదితరులుపాల్గోన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫర్మార్ వెంటనే బిగించాలి




## జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామంలో లిఫ్టు ఇరిగేషన్‌కు గల ట్రాన్స్‌ఫార్మర్ కాలి పోవడంతో గత పది రోజుల నుండి నీరు రాక రైతులకు వందలాది ఎకరాల పంట పొలాలు ఎండి పోవడంతో పాటు నీరులేక నేల పగుళ్ల చూపడంతో వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖరాసినారు. బుధవారం రోజు ఉదయం బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామ రైతులు జీవన్‌రెడ్డిని కలిసి విషయం తెలిపగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినారు. ఇట్టి విషయమై రైతులు ఇరిగేషన్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోక పోవడంతో రైతులు అంత కలిసి తమ భాధను జీవన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఎస్ఆర్ఎస్‌పి అధికారులతో మాట్లాడి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినారు. తాము పడుతున్న తిప్పలు సమస్య గురించి తెలియపర్చగా వెంటనే స్పందించి కలెక్టర్‌కు లేఖరాసిన జీవన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మన ప్రభుత్వం తాగు,సాగుకై 24 గంటలు విద్యుత్తు

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపైన వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్నీ ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరుపున సంబరాలు చేయాలన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చుతూ సంబరాలు బిఆర్ఎస్‌పార్టీ జగిత్యాల జిల్లా అద్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ నిర్వహించారు. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇది చాలదు అన్నట్లు, ప్రజల మీద భారం మోపాలని కరెంటు చార్జీలు పెంచాలని 300 యూనిట్లు కంటే ఎక్కువ వాడే వారికి 18500 కోట్ల భారం మోపాలని కొత్త నాటకం పెట్టింద్రు. ఆ నాటకానికి తెరధించడానికి కెసిఆర్ నాయకత్వంలో కెటిఆర్ ఇఆర్‌సి మీటింగ్‌లో పాల్గొని ప్రజల కోరిక, ప్రజలకు నష్టం జరగొద్దు అనే వాదన వినిపించి ఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అధికారం ఏదైతే ఉన్నదో ఎలక్ట్రిసిటీ అధికారులకు వత్తాసు పలకకుండా న్యాయమైన సమస్య అని, ప్రజల మీద భారం మోపద్దు అని కెటిఆర్ తమ అభిప్రాయాన్ని తెలిపారు. కెటిఆర్ విజ్ఞప్తి మేరకు ప్రజలకు విద్యుత్ భారం మోపకుండా ప్రజలకు అనకూలంగా నిర్ణయం తీసుకున్నందుకు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మేము ప్రతిపక్షంలో ఉన్న మా పోరాటం ఆగదు. అధికారంలో ఉన్నామని ప్రజలపై భారం మోపాలని చూస్తే ఊరుకోమని అన్నారు. రుణమాఫీ, రైతుబంధు లేదు, మహాలక్ష్మి 2500 పెన్షన్ లేదు, పెన్షన్ పెంపు లేదు, కళ్యాణ లక్ష్మి



తులం బంగారం లేదు. ఇది నిజంగా శుభపరిణామం, ఇందులో భాగంగానే పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో సిఎం కెసిఆర్, మాజీ మంత్రి కెటిఆర్, కవితక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలోనే ఇది చారిత్రాత్మకమైన రోజు అని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏ ఒక్కనాడు విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై భారం మోపలేదని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంలో ఉండి, ప్రజల పక్షాన పోరాడి సఫలీకృతుల అయ్యామని అన్నారు. ఆరు గ్యారెంటీలలో పూర్తిస్థాయిలో ఎ ఒక్క గ్యారెంటీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. ప్రజలందరు తెలంగాణకు కెసిఆర్ గారే శ్రీరామరక్షగా భావిస్తున్నందున రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకి రావడం కాయం కెసిఆర్ సిఎం అవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల సరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

## .......అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంగనర్ టౌన్, ప్రభాతవార్త:*

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు పట్టభద్రుల అవసరాల కోసం ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పాటునందిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలో పలు పాఠశాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ పీజీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలో చదువుదున్న విద్యార్థులకు స్కాలర్షిప్ , రీయింబర్స్‌మెంట్ లేక త్రీవ ఇబ్బందులు పడుతున్నారని, తాను గెలిచాక పై సమస్యలన్నీటంటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# కరీంనగర్ వార్త

## వరిగడ్డి కట్టలు కట్టే మిషన్‌లో చేయిపడి వ్యక్తికి తీవ్రగాయాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఉప్పారపు మనోజ్ అనే యువకుడి చేయి వరిగడ్డి కట్టే మిషన్‌లో పడి తీవ్రగాయాలైనట్లు బుధవారం స్థానికులు తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అశోక్ అనే రైతు పొలం వద్ద వరిగడ్డి కట్టలు కట్టే మిషన్‌లో మనోజ్ అనే యువకుడు దారం సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కుడిచేయి మిషన్‌లో పడడంతో చేయి బాగమంతా తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్థుల సమాచారం మేరకు 108వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.



## అంబులెన్స్,కారు ఢీ ఇద్దరికీ తీవ్రగాయాలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

కరీంనగర్-వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన మండల పరిధిలోని శంషాబాద్ బస్టాండ్ వద్ద అంబులెన్స్ కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు బుధవారం స్థానికులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖనికి చెందిన మెరుగు శ్రీకాంత్, బోలగం చందన్ ఇద్దరు స్నేహితులు కలిసి కరీంనగర్ నుండి హుజురాబాద్‌కు తనకారులో వెళ్తుండగా, హుజురాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న మెరుగు శ్రీకాంత్, చందన్ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు మానకొండూర్ సీఐ లక్ష్మినారాయణ తెలిపారు.



## గీత కార్మికుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు తిరుపతిగౌడ్

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో జనగం నర్సయ్యగౌడ్ అనే గీతకార్మికుడు ఈతచెట్టుపైనుండి ప్రమాదవశాత్తు జారీ కిందపడి తీవ్ర గాయాలైన బాధిత కుటుంబాన్ని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతిగౌడ్, నాయకులు దూలం వీరస్వామిగౌడ్ బుధవారం పరామర్శించారు. తీవ్ర గాయాలైన నర్సయ్యగౌడ్ గీతకార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతిగౌడ్, దూలం వీరస్వామిగౌడ్ కోరారు.

## ఇంటింటా సమగ్ర సర్వే శిక్షణ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా చేపట్టాలని ట్రైనీ అడిషనల్ కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్ తెలిపారు. బుధవారం మానకొండూర్ ఎంపీడీవో వరలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధ్యాయులకు రైతువేధికలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ అడిషనల్ కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేను ఏనుమారేటర్ జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.



## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దేవంపల్లి గ్రామానికి చెందిన బిజిలి కనుకమ్మ అనే మహిళ ఇటీవల మృతిచెందగా, బుధవారం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవల్లి రాజలింగం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50కిలోల బియ్యాన్ని అందజేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెళ్లి



రాజలింగం మాట్లాడుతూ నిరుపేద ఎరుకల కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండి సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి లోకిని తిరుపతి, రేవెళ్లి బాలయ్య, మొగిలి సంపత్, మొగిలి శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు రేవెళ్లి సారవ్వ పాల్గొన్నారు.

## కర్షక లోకానికి మద్దతుగా కదిలిన బీఆర్ఎస్ పార్టీ

### వరి కుప్ప రెవెన్యు కార్యాలయం ముందు పోసి నిరసన

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాల రైతులు తమ ఆరుగాల శ్రమ పండించిన వరి ధాన్యాన్ని కేంద్రాలలో పోసి రైతులు దిక్కులు చూస్తున్నారని, ఇప్పటి వరకు విక్రయాలు, గన్ని సంచులు, మిల్లుల అలార్టుమెంట్ జరగలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుయ్యబట్టారు. బుధవారం రోజున మండల రెవెన్యు కార్యాలయం ముందు వరి ధాన్యాన్ని కుప్పగా పోసి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పది రోజులు గడుస్తున్నా కొనుగోల్లు ప్రారంభం ఇంకా



కాలేదని నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంట పాటు శాంతియుత ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అసమర్ధ పరిపాలన తెలంగాణ రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, రైతు భరోసా, రైతు బంధు, రైతు రుణమాఫీ ఇస్తానని ఆశజూపి మోసం చేశారని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు ప్రారంభం కావాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మెర భూపతిరెడ్డి, ఎస్‌కే సిరాజ్, కరివేద మహేందర్‌రెడ్డి, పెనుకుల తిరుపతి, మక్బుల్ పాషా, ఆకవరంమఠం శివప్రసాద్, బోయిని రమేష్, శ్యామకూర సంపత్‌రెడ్డి, జక్కుల రవీందర్, పెసరు రాజేశం. దుడ్డెల లక్ష్మినారాయణ, ముక్కెర సదానందం, బరిగెల సదానందం, కొత్త కైలాసం, మహంకాళి కొమురయ్య, నాగెల్లి రాజిరెడ్డి, ఎండీ సర్వర్ పాషా, తాటికొండ సందీప్‌రెడ్డి, సన్నీల్ల వెంకటేష్ తదితరులు పాల్గొగన్నారు.

## అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో మందస్తు దీపావళి సంబరాలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :**

కరీంనగర్ స్థానిక కోతిరాంపూర్‌లో గల అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో భాగంగా వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి మాట్లాడుతూ విద్యార్థులకు భారత దేశ సంస్కృతి సాంప్రదాయాల పట్ల పూర్తి అవగాహన కలిగేలాగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా ముందుగా దీపావళి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగని, ప్రపంచమంతా చాలా గొప్పగా వివిధ సాంప్రదాయాలను పాటిస్తూ మహాలక్ష్మి మాతను కొలుస్తూ పండుగను చాలా సంతోషంగా కుటుంబ సభ్యులు సమక్షంలో చాలా వేడుకగా నిర్వహించకూటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి స్థానిక భగత్‌నగర్‌లోని ఇ-టెక్నో పాఠశాలలో



నిర్వహించినటువంటి ముందస్తు దీపావళి వేడుకలను ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ దీపావళి పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని, ఎంతో చరిత్ర గల విశిష్టమైన పండుగ అని వారు తెలిపారు. దీపావళి పండుగను పురష్కరించుకొని అందరూ కూడా లక్ష్మిమాత పూజలు ఆచరించి చాలా శభఫలాలు పొందుతారని వారు చెప్పారు. ఈ కార్యక్రమలంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :**

కరీంనగర్ పట్టణంలోని కట్టారాంపూర్‌లోగల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బుదవారం రోజున ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దంపతులు



గున్నాల క్రాంతి కుమార్-అర్చన నరకాసుర దహనం నిర్వహించారు. అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులందరికీ దీపావళి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తెలిపారు.

## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పట్టణంలోని పారమిత విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేకుకల్లో విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను పాటలు, నృత్య రూపంలో కళ్ళకు కట్టిన విదంగా వివరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రాధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటామాని ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రమణ, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిందడ్రులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నేత సందమల్ల బహిరంగ లేఖ



*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

అటు రాష్ట్ర రాజధానిలో, ఇటు హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య పార్టీల ఆధిపత్యపోరుతో రోజు రోజుకు పచ్చిగడ్డి వేస్తే.. భగ్గుమనే పరిస్థితులు దాపరిస్తున్నాయి. హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీలో కీలక వ్యక్తిగా మారి, ఫోక్స్ పర్సన్‌గా తెలంగాణ భవన్ నుండి ప్రెస్‌మీట్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తప్పుబడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని ఎక్కడ కూడా తగ్గకుండా రోజు రోజుకు రాష్ట్ర ముఖ్య నేతలపైన మాటల యుద్ధం ప్రకటిస్తుండడంతో, హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఇటీవల వాడిగా.. వేడిగా ప్రెస్‌మీట్‌లు పెట్టి, కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో తిరగనివ్వమంటూ హెచ్చరికలు జారీ చేసారు. హైద్రాబాద్‌లో డ్రగ్స్ తీసుకున్న వారి వైద్య పరీక్షలు చేయించాలన్న అంశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంలో, మేమేం తక్కువ కాదు అంటూ.. హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్ బుధవారం, హుజురాబాద్ వేదికగా కౌశిక్‌రెడ్డిపై గురి పెడుతూ ఏడు ప్రశ్నలకు స్పందించి, వీటికి సమాధానం చెప్పాలంటూ సందమల్ల నరేష్ డిమాండ్ చేసారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అసత్య అరోపణలు మానుకోవాలని, కౌశిక్‌రెడ్డి భ్రమలో నుండి బయటకు రావాలని నరేష్ హితవు పలికారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై, ప్రభుత్వంపై, పోలీస్ ఉన్నతాధికారులపై చేసిన అరోపణలకు కట్టుబడి ఉండాలంటూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్ పాడి కౌశిక్‌రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆధారణను బిఆర్ఎస్ నేతలు చూసి ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య అరోపణలు చేస్తున్నారని, మతి భ్రమించి, భ్రమలో ఉండి మాట్లాడుతున్నారని, ఇలాంటి అసత్య అరోపణలు మానుకోవాలని నరేష్ హితవు పలికారు. ఇటీవల కౌశిక్‌రెడ్డి హైద్రాబాద్‌లో ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, పోలీస్ అధికారులపై నిరాదారణమైన అరోపణలు చేసారని, ఆ అరోపణలు పచ్చి అబద్దాలని నరేష్ అన్నారు. 1. 25రోజుల క్రితం ఎమ్మెల్యే కారులో పోలీసులు డ్రగ్స్ పెట్టి ట్రాప్ చేసారనేది నిజమైతే.. 25రోజుల క్రితం మీరు ఎందుకుమీడియా స˴మావేశం పెట్టలేదు..?2. ఇద్దరు డిఎస్పిలు,ఐదుగరు సిఐలు, 10మంది ఎస్సైలు, వందమంది కానిస్టేబుళ్లు మీ కారులో డ్రగ్స్ పెట్టి, మిమ్మల్ని జైలుకు పంపించాలని చూస్తున్నారని, మీరు చెప్పిన దా ని లో వాస్తవం ఎంత..? 3. మీ కారులో డ్రగ్స్ పెట్టారని చెప్పేది మీరే.. మీ కారులో డ్రగ్స్ పెట్టాలని ప్రయత్నం చేసారనేది మీరే.. ఎందులో ఏది నిజం..? ఇందులో ఏది అబద్ధం అనేది మీకైన క్లారిటి ఉందా..?4. 25రోజుల క్రితం ఈ సంఘటన జరిగితే, జరిగింది నిజమైతే దానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు ఎందుకు బయట పెట్టలేదు...? 5. రాజ్ పాకాల (గెస్ట్‌హౌస్) ఇంట్లో జరిగేది రేవ్ పార్టీ కాకుంటే.. గోడ దూకి రాజ్‌పాకాల ఎందుకు పారిపోయాడో.. మీరే సమాధానం చెప్పాలి..? 6. పోలీస్ అధికారులు మీ కారులో డ్రగ్స్ పెడుతుంటే మీడియా మిత్రులకు మీరు సమాచారం ఎందుకు ఇవ్వలేదు..? 7. మీరు డ్రగ్స్ వ్యాపారం చేస్తుంది. నిజం కాబట్టే. గుమ్మడి కాయ దొంగలు ఎవరు అంటే.. భుజాలు తడుముకున్నట్లు ఎప్పుడైన పోలీసులకు దొరుకుతాననే భయంతో అబద్దాలు ప్రచారం చేస్తూ, ప్రెస్‌మీట్‌లకే పరిమితం అయిన మీరు ప్రెస్‌మీట్‌ల ద్వారా కాంగ్రెస్ పార్టీ బదనం చేస్తుంది.. నిజం కాదా..? అని ప్రశ్నిస్తూ, ఈ ప్రశ్నలన్నింటికి కౌశిక్‌రెడ్డి సమాధానం చెప్పాలని, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్ తన బహిరంగ లేఖలో సవాల్ విసరడంతో, హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య దీపావళి పండుగ పర్వదినాన చిచ్చుబుడ్డు, క్రాకర్స్, తారజువ్వలు, లక్ష్మిబాంబులు పేలిపోతున్నాయి.

## ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలి

**-- దక్షిణకాశిగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి**

**-- వేములవాడ పట్టణ పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్**

**-- వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పి అఖిల్ మహజన్ ఐపిఎస్**

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*




ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలని, విలేజ్ పోలీస్ అధికారులు స్టేషన్ పరిధీలోని గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని జిల్లా ఎస్పి అఖిల్ మహజన్ ఐపిఎస్ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని, పెండింగ్ లో ఉన్న కేసులు, పోలీస్ స్టేషన్ పరిధీలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులు అడిగి తెలుసుకోని పెండింగ్ ఉన్న కేసులపై జిల్లా ఎస్పి అఖిల్ మహజన్ ఐపిఎస్ రివ్యూ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు చేసిన తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకోని రికార్డు రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ ఆధునాతన టెక్నాలజి ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరుచూ గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని అన్నారు. దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వివిధ ప్రాంతాల నుండి శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ స్టేషన్ పరిధీలోని రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధీలో వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్టులు నిర్వహించాలని, జిల్లాలో గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని, గంజాయికి సంబంధించిన సమాచారం సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని అన్నారు. అధికారులకు, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోని రావాలని సూచించారు. ఎస్పి వెంట ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రమేష్, రాజు, సిబ్బంది ఉన్నారు.

## సన్న వడ్లు క్వింటాళ్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తాం

**-- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు**

*కాల్వ శ్రీరాంపూర్, ప్రభాత వార్త:*

రైతు సన్న రకం వడ్లకు క్వింటాళ్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, మీర్జంపేట, కిష్టంపేట, మొట్లపల్లి, చిన్నరాత్‌పల్లి, పెద్దరాత్‌పల్లి గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రపారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గాని మిల్లులో గాని ధాన్యంలో కోత విధిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, అలాగే కేంద్రాల్లో 41 కిలోలు మాత్రమే ధాన్యాన్ని తూకం వేయాలని అధికంగా తూకం వేసిన కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగార్జున, పిఏసిఎస్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సబ్బని రాయమల్లు, మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, మాజీ జడ్‌పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, బంగారి రమేష్, ఎండి. మునీర్, సింగిల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## సుల్తాన్‌పూర్ లో ముందస్తు దీపావళి సంబరాలు

*ఎలిగేడు, ప్రభాత వార్త:*



మండల ప్రాథమిక పాఠశాల సుల్తాన్‌పూర్ లో ముందస్తు దీపావళి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. నరేంద్ర చారి పాల్గొన్నారు. దీపావళి పండుగ అంటేనే చెడుపై సాధించిన మంచి విజయమని అన్నారు. ఈ సందర్భంగా అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, మూర్తి, సిహెచ్ స్రవంతి, సుధాకర్, శ్రీలత పాల్గొన్నారు. కాగా అందరూ కలిసి బాణాసంచాలు పేల్చారు.

## వీణవంకలో కొండచిలువ కలకలం

*వీణవంక, ప్రభాత వార్త:*



కరీంనగర్ జిల్లా వీణవంకలో బుధవారం కొండచిలువ కలకలం రేపింది. కోతల్లో నిమగ్నమైన రైతులు కొండచిలువను చూసి భయాందోళనలతో పరుగులు తీశారు. మండల కేంద్రంలో వరికోత మిషన్ తో పంట కొస్తుండగా కొండచిలువ కనపడిందని, అధికారులకు, స్నేక్ సొసైటికి సమాచారం అందించారు. రైతులు పొలం పనుల్లో తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా పనులు చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారులు సూచించారు.

## కుటుంబ సర్వేను నిబంధనల ప్రకారం నిర్వహించాలి

**-- ఆర్‌డివో రమేష్ బాబు**

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రభుత్వం నూతనంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేను నియమ, నిబంధనల ప్రకారం నిర్వహించాలని హుజురాబాద్ ఆర్‌డివో రమేష్ బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో రెండు విడతల్లో సర్వే ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే చేసే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్ళి కుటుంబ యజమాని వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఎలాంటి సందేహాలున్న ఆర్పిలను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కనకయ్య, ఎంపిడివో సునీత, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఎంపివో సతీష్ రావు, కిషన్ రావు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ప్రజలకు పోలీసులు దగ్గర కావడానికే పోలీస్ నైట్

**- గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ, శాంతి భద్రతలు పరిరక్షణ చేయటమే ముఖ్య ఉద్దేశ్యం - గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు - చందనాపూర్‌లో పోలీస్ నైట్ హాల్ట్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రజలకు పోలీసులు దగ్గర కావడానికి పోలీస్ నైట్ హాల్ట్ దోహద పడుతుందని గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద రావు హాజరై ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో ఈ పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ, శాంతి భద్రతలు పరిరక్షణ చేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాల్లో ప్రజలందరూ ప్రశాంతంగా మెలగాలని, ఘర్షణలకు పాల్పడకుండా స్నేహభావంతో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు బానిసై వారి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని, ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రామంలోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గ్రామంలో అనుమానితులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, రాజయ్య, కనకయ్య, వెంకటేష్, గ్రామస్తులు తదితరులున్నారు.

## కెటిఆర్ నాయకత్వంలో విద్యుత్ ఛార్జీల భారాన్ని ఆపడంలో విజయం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మాజీ మంత్రి కెటిఆర్ నాయకత్వంలో విద్యుత్ ఛార్జీల భారాన్ని ఆపడంలో విజయం సాధించడం జరిగిందని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భంగా చారిత్రాత్మకమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, ఆట పాటలతో సంబురాలు చేశారు. కెసిఆర్, కెటిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాటడుతూ రాష్ట్ర ప్రజలపైన అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈఆర్‌సిముందు ఉంచడంలో విజయం సాధించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల విద్యుత్ చార్జీలు పెంచే ప్రయత్నంలో కెటిఆర్ ఈఆర్‌సి వద్ద ఒప్పించి మాఫీ చేయించారని అన్నారు. ప్రజలపైన విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్‌సికి ధన్యవాదాలు తెలిపే విధంగా ఈ సంబురాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి



దేవి, గాదం విజయ, పెంట రాజేష్, నాయకులు గోపు అయిలయ్య యాదవ్, అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, చల్ల రవీందర్ రెడ్డి, జాహిద్ పాషా, పిల్లి రమేష్, సట్టు శ్రీనివాస్, నూతి తిరుపతి, తోకల రమేష్, సింహాచలం రత్నాకర్ తదితరులున్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా శీలం అశోక్

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్కిస్టు) సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శిగా మోత్కులగూడెం గ్రామానికి చెందిన శీలం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా బాసిర సంపత్ రావు, జక్కుల రమేష్ యాదవ్, రావుల ఓదెలు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, గడ్డం శోభన్, బైరం సమ్మయ్య, కన్నం సదానందం, చల్ల కుమార్, క్రాంతి, రామస్వామి, జి. రాజకుమారి, దాసరి మొగిళి లతో పాటు మరో ఇద్దరిని కో ఆప్షన్ సభ్యులుగా మహాసభలో ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ..... తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ ప్రతినిధులకు, నాయకులకు విప్లవ జేజేలు తెలిపారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహసభలో పలు తీర్మానాలు చేశారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా కూడలి వద్ద పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ రావు సమక్షంలో పేద ప్రజలకు పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ వారు ఇలాంటి కార్యక్రమం చేసినందుకు అభినందనలు తెలుపుతూ వారి సహకారం వాకర్స్ అసోసియేషన్‌కు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా కో ఆర్డినేటర్ అన్నెడి వెంకట్ రెడ్డి, కార్యదర్శి సిహెచ్.రాజమల్లు, కార్యవర్గ సబ్యులు వివి రమణ, వి.నరేందర్, వి.దశరథం, ఎస్‌డిఅతీఫ్, సభ్యులు జి.శంకరయ్య, కె.మృత్యుంజయం, దూడం కనకయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

## రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద రూ.20లక్షల24వేల రూపాయల వసూళ్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద రామగుండంలోని సింధూర ఇంజనీరింగ్ కళాశాల నుంచి 20లక్షల 24వేల 140 రూపాయలను వసూలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కార్పొరేషన్లఓ ఉన్న సింధూర ఇంజనీరింగ్ కళాశాల ఆస్తి పన్ను గత ఐదు సంవత్సరాల నుంచి చెల్లించని కారణంగా రామగుండం కమిషనర్ ద్వారా వచ్చిన దరఖాస్తుకు రామగుండం తహాశీల్దార్ కుమారస్వామి ద్వారా సంబంధిత కళాశాల ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో రెవెన్యూ శాఖ ఆస్తిని స్వాధీనం చేసుకొని వేలం నిర్వహిస్తుందని నోటీసులు జారీ చేయడంతో సింధూర ఇంజనీరింగ్ కళాశాల ప్రితినిధులు బకాయిలో ఉన్న ఆస్తి పన్ను 20లక్షల 24వేల రూపాయలను బుధవారం చెల్లించడం జరిగిందని, ఇదే విధంగా మరో 9 మంది ఆస్తి పన్ను బకాయి ఉన్నారని, వారికి కూడా ఇదే విదంగా చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడికి ఆత్మీయ వీడ్కోలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

కష్టాల సుడి నుంచి కనివిని ఎరగని రీతిలో అందరికీ ఆదర్శప్రాయమైన జీవితం ఆయనిది. చిన్నప్పుడే ఎన్నో కష్టాలు సుఖాలు ఓర్చుకొని పిల్లలకు ఓనమాలు నేర్పిన తీరు ఆయనది. ఆ గ్రామంలో ఆయనే మొదటి సర్కారు పంతులు. పది మందికి పసందైన సారు... ఈ మాణిక్యం సారు. తన కొడుకులకు పిడుగు, ఉరుము, నిప్పు మెరుపు అనే పేర్లను పెట్టి ప్రకృతిపై తనకున్న ప్రేమను, అభిమానాన్ని చాటుకున్న ప్రకృతి ప్రేమికుడు... మాణిక్యం సారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి చెందిన మాణిక్యం పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కృష్ణ హరి హాజరై ప్రధానోపాధ్యాయులు మాణిక్యం దంపతులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని, మాణిక్యం సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆదర్శ ప్రాయమైన జీవితం అందరికీ ఆదర్శం కావాలని, ఆ దారిలో అందరూ నడవాలని కోరారు.

## 4 నుంచి 14 వరకు ఇంటింటి సర్వే

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



విద్య, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, కుల కుటుంబ సర్వే ఈ నెల 4 నుంచి 14 వరకు నిర్వహించే సర్వేలో పాల్గొనే మండల, గ్రామ ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపిడిఓ దివ్య దర్శన్ రావు, తహాశీల్దార్ మధుసూదన్ బుధవారం స్థానిక పంక్షణ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 4 నుంచి సర్వేలో అందరూ పాల్గొనాలని, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై 10 నెలలు కావస్తుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఉద్యోగులకు, అంగన్‌వాడీలకు, విద్యా శాఖ, మున్సిపల్, పంచాయతీ కార్యదర్శులు ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న మహిళలకు, ఇతరులకు ఇంటింటికి తిరిగి సర్వే చేపడుతారన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్‌లు

**- ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇటీవల నూతనంగా నియమితులైన సుల్తానాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ గణేష్ నూతన డైరెక్టర్లు బుధవారం పెద్దపల్లి జిల్లా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చైర్మన్ ప్రకాష్ రావుకు, పాలక వర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమానికి కృసి చేయాలని, వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, రవి, అబ్బయ్య, చిలుక సతీష్, జానీ, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.

## అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నవంబర్ 3న ఎన్టీపీసీలో జరిగే అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి ఈ.నరేష్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ముఖ్యుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో నవంబర్ నెలకు ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉందని, భూమి కోసం, భుక్తి కోసం, దేశ ముక్తి కోంస అనేక మంది కమ్యూనిస్ట్ విప్లవకారులు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు. అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 3న ఉదయం 10గంటలకు ఎన్టీపీసీ జ్యోతి నగర్‌లో నిర్వహించబోతున్న సంస్మరణ సభలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు, జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. సభలో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఐ.కృష్ణ, ఎం.కొమురయ్య, కాసిపేట ధర్మేందర్, కాంపల్లి మల్లేశం, మధూకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని రెవెల్లి, పెద్దకుర్మపల్లి, దేశాయిపేట, మంగళపల్లి, చిట్యాలపల్లి గ్రామాలలో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడిపై మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఆద్వర్యంలో పంపిణి చేస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక మత్స్యకారులు అధికారులతో కలిసి చొప్పదండి కుడి చెరువులో విడుదల చేశారు. అనంతరం 72 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి రైతు చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కృత: నిశ్చయంతో ఉందని రైతులు సరియైన తేమ శాతంతో దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహకులు రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్స్య సంపద పెంచడం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడంతోపాటు మత్స్య కార్మికులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల ప్రమాదబీమ సౌకర్యం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుర్రం నీరజ, మండల తహసీల్దార్ పి. నవీన్ కుమార్, మార్కెట్ కమిటి ఛైర్మెన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి పట్టణ శాఖ అద్యక్షులు నిజానపురం చందు, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు పురం రాజేశం, ముద్దం తిరుపతి గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్‌గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, సంబోజి సునిల్, కడారి శంకర్, ముద్దసాని రంగన్న, కునమల్ల రాజశేఖర్, మునిగాల చందుగౌడ్, రాపెల్లి ఐలయ్య, ఆకుల సతీష్, సత్తు శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ నాయకులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బెదిరింపులు

**– 20 లక్షల రూపాయల డిమాండ్**
**– లేకుంటే పిల్లలు అనాథలు అవుతారు**
**– లండన్ నుండి ఫోన్‌కాల్ వచ్చినట్లు పోలీసుల గుర్తింపు**
**– లుక్‌ఔట్ నోటీసు జారీ**
**– కరీంనగర్ రూరల్ ఎసిపి వెంకటరమణ**



**చొప్పదండి ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు బెదిరింపు కాల్స్ రావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది అదికార పార్టీ ఎమ్మెల్యేకే బెదిరింపు కాల్స్ రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని పోలీసులు తమ దర్యాప్తును ముమ్మరం చేశారు. వివరల్లోకి వెళితే గత సెప్టెంబర్ 28న + 447886696497 నుండి వాట్సాప్ ఫోన్ కాల్ వచ్చినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పోలీసులు చేసిన ఫిర్యాదులో పెర్కొన్నారు. అందులో నిందుతుడు మాట్లాడుతూ తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలని లేకుంటే రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి నీ గౌరవానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడుతానని బెదిరించినట్లు తెలిపారు. తాను సూచించిన డిమాండ్ ఒప్పు కోకుంటే నీ ఇద్దరు పిల్లలను అనాధాలు అయ్యేలా చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు 339/2024, భారతీయ న్యాయ సంహిత 308, 351(3), (4) సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును చాకచాక్యంగా ప్రారంబించారు. పూర్తి వివరాలను చేసి విచారణ చెపట్టారు. నిందితుడు రంగారెడ్డి జిల్లాలోని బోడుప్పల్‌లోని భవాని నగర్‌కు చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) గా గుర్తించారు. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నట్లు సమాచారాన్ని తెలుసుకున్నారు. అతను అక్కడి నుండే బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ ద్వారా లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేసినట్లు కరీంనగర్ రూరల్ ఎసిపి వెంకటరమణ తెలిపారు.

# పట్టభద్రులు తమ ఓటును తప్పకుండా నమోదు చేసుకోవాలి

**– ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదిగిరి శేఖర్‌రావు**




**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టభద్రులు తమ ఓటును విధిగా తప్పకుండా నిర్ణిత గడువులోగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఈ మేరకు ట్రస్మా మండల శాఖ అద్వర్యంలో పట్టణం లోని గిర్వాణీ బి.ఇడి. కళాశాలలో ఎమ్మెల్సీ ఓటరు అవగాహాన ఉపాధ్యా యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పట్టభద్రుడు నవంబర్ 6లోగా ఆన్‌లైన్‌లో పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. తాను ట్రస్మా బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా కరీంనగర్,ఆదిలాబాద్, మేదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి ఎమ్మెల్సీ బరిలో ఉన్నానని అన్నారు. 30 సంవత్సరాల విద్యారంగ సుదీర్ఘ అనుభవంతో పట్టభద్రులు ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న సమస్యలు తనకు స్వయంగా తెలుసని అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి పట్టభద్రుడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని 11వేల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కారించే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేసానని తెలిపారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ శిక్షణ కోసం కృషి చేసానని అన్నారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై దళం విప్పేందుకు పట్టభద్రులందరూ తనను ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి ట్రస్మా మండలశాఖ అద్యక్షులు గుర్రం ఆనందరెడ్డి సభాద్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, కోశాధికారి కునమల్ల దేవానంద్, ఉపాధ్యాక్షులు తమ్మడి కనకరాజు, కరస్పాండెంట్‌లు నాగోతు వినోద్‌కుమార్, కడారి రవికుమార్, కునమల్ల దేవానంద్, ఒడ్నాల స్వప్న, నాగరాజు, కుర్మచలం రత్నాకర్, మేడిశంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ దరఖాస్తు గడువు పొడగింపు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరానికి పరిమిత సీట్ల కోసం ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు నవంబర్ 9వరకు పొడగించినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఈ విద్యా సంవత్సరంలో 8, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# చొప్పదండి వార్త



## సాంబయ్యపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని అన్నారు. దళితులు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపాల్ సింగ్, మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అద్యక్షులు కడారి గంగరాజు, పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీణాధరిలో ముందస్తు దీపావళి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల అవరణను మామిడి తోరణాలతో అలంకరించి సాంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పారు. కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అథితిగా పాల్గొని లక్ష్మిదేవిని పూజించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులు భక్తి శ్రద్దలతో జరుపుకునే అతిపెద్ద పండుగలలో దీపావళి ఒకటని అన్నారు. దీపావళి పండుగను కాలుష్య రహిత పండుగగా జరుపుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రమాదకరమైన రసాయనాలు, బెరియం, సల్ఫర్, నైట్రేట్, మేగ్నిషియం, సోడియం, సిసం, తదితర రసాయనాల పదార్థాలు కలిపిన టపాసులను కాల్చడం వల్ల హృద్రోగాలు ముత్రపిండ వ్యాధులు తదితర దుష్ప్రభావాలు కలుగుతున్నాయని అన్నారు. టపాసులు పెల్చినప్పుడు 160 డెసిబెల్స్ కంటె ఎక్కువ శబ్దాలు వెలువడి కర్ణబేరి దెబ్బతీని చెవుడు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితి, అనూష, తేజ, లక్ష్మిమాల, సువర్ణ, సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దార్థ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను సిద్దార్థ విద్యా సంస్థల ఆదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మిదేవి అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చి అలంకరించిన వివిధ ప్రమిదలను ప్రదర్శించారు. కొందరు విద్యార్థులు బాణసంచాకాల్చి అనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మనది సనాతనమైన భారతీయ సంప్రదాయమని దానిని అందరు గౌరవించాలని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయంగా గుర్తు చేశారు. విద్యార్థులు బాణ సంచా కాల్చేటప్పుడు పలు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు విధులు ఉండాలి

**- వేములవాడలో విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి**

**- వేములవాడ పట్టణ పోలీసుల పని తీరు బేష్**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు స్టేషన్ పరిదిలో గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు బేషుగా ఉందని, పెండింగ్‌లో ఉన్న కేసులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకొని, పెండింగ్ ఉన్న కేసులపై ఎస్పీ రివ్యూ నిర్వహించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, పోలీసు శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధికారులకు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఎస్పీ వెంట ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రమేష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూమిని చదును చేస్తే కఠిన చర్యలు

**- ఎస్ఆర్డీఓ ఎండి.ఖలీలుద్దీన్**

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండలం కేంద్రంలో వరి ధాన్యం ఆరబోయటానికి సరైన స్థలం బిట్ లేకపోవడంతో దాదాపు 400ల మంది రైతులు బిట్ ఏర్పాటు కోసం ఫారెస్ట్ చెట్లను తొలగించిన సంఘటన రుద్రంగిలో చోటు చేసుకుంది. నాగారం చెరువు కాలువకు వెళ్ళ్రప్రాంతంలో ఉన్న నీలగిరి చెట్ల సమీపంలోని ఫారెస్ట్ చెట్లను 400ల మంది రైతులు నరికివేశారు. ఇంత పెద్ద గ్రామంలో ధాన్యం ఆరబోయటానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఏదైతే రైతులు చెట్లను తొలగించి చదును చేశారో అట్టి స్థలాన్ని ధాన్యం సేకరణ కోసం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఫారెస్ట్ భూమిని చదును చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్డీఓ ఎండి.ఖలీలుద్దీన్ అన్నారు. బుధవారం గ్రామ శివారులోని నాగారం చెరువుకు వెళ్లే ప్రాంతంలో ఉన్న నీలగిరి, ఫారెస్ట్ చెట్లను తొలగించి చదును చేసేందుకు ప్రయత్నించగా, ఫారెస్ట్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫారెస్ట్ భూమిని చదును చేయడాన్ని నిలిపివేశారు. మేజర్ గ్రామమైన రుద్రంగిలో వరి ధాన్యం ఆరబోయడానికి మార్కెట్ యార్డ్, కొనుగోలు కేంద్రాల్లో సరైన స్థలం లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఫారెస్ట్ భూమిని వరి ధాన్యం ఆరబోయడానికి కేటాయించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను రైతులు కోరారు. సంఘటన స్థలాన్ని ఎస్ఆర్డీఓ ఎండి. ఖలీలుద్దీన్ పరిశీలించి మాట్లాడుతూ అంతరిం చిపోతున్న అడవులను కాపాడాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ ప్రభుత్వం చెట్లను పెంచేందుకు కృషి చేస్తుండగా, ప్రజలు మాత్రం అడవులను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వరి ధాన్యం ఆరబోయ డానికి కాలువ పక్కన ఉన్న రెవెన్యూ భూమిని వినియోగించుకోవాలని కోరారు. నిరంతరం ఫారెస్ట్ సిబ్బంది గస్తీ చేస్తున్నప్పటికీ అటవీ భూములను ప్రభుత్వం పట్టాలను ఇస్తుందని అపోహతో కొంత మంది గిరిజన రైతులు అడవులను ధ్వంసం చేసి చదును చేస్తున్నారని అన్నారు. వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. తగిన ఫారెస్ట్ సిబ్బంది లేకపోవడంతో రైతులు తమ సిబ్బందిపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా అడవులను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఆర్ రాఘవేంద్ర రావు, ఫారెస్ట్ సిబ్బంది, రైతులు, గ్రామస్తులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబురాలు


వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణలో కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై సుమారు 18,500 కోట్ల బారాన్ని మోపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాన్ని ఆపినందుకు వేములవాడ రాజన్న ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి, కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, కొండ కనకయ్య, సిరిగిరి చందు, జోగిని శంకర్, కుమ్మరి శ్రీనివాస్, నీలం శేఖర్, గోలి మహేష్, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు గోపు పర్శరాం, సుమన్, తిరుపతి, దేవరాజు, వెంకట్ రెడ్డి, ప్రదీప్, కెంద గంగాధర్, మహేందర్, పిట్టల వెంకటేశం, మాజీ ఎంపిటిసి అంజన్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, మహేష్, లిక్కిడి మహేందర్, హరీష్, విజయ్ యాదవ్, శ్రీనివాస్, రాము, రామచంద్రం, వెంకన్న, శివ, పర్వేజ్, బాబా తదితరులున్నారు.

# రాజన్న క్షేత్రాన్ని దర్శించిన మహిళా అఘోరి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహిళా అఘోరి బుధవారం దర్శించుకున్నారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడారు. నేడు సికింద్రబాద్ ముత్యాలమ్మ గుడి దగ్గర ఏం జరుగబోతుందో మీరు చూస్తారని, వేములవాడ రాజన్న గుళ్లో ఉన్న దర్గాను తీసివేస్తేనే మీరు హిందువులు అవుతారని, హిందూ సమాజం బాగుపడుతుందని అన్నారు. దర్గా తీసివేసేందుకు తాను తన ప్రయత్నం చేస్తానని తెలిపారు. తాను ముస్లింలను తప్పు పట్టడం లేదని అన్నారు. సికింద్రబాద్ ముత్యాలమ్మ గుడి దగ్గర రేపు ఏం జరుగబోతుందో మీరు చూస్తారు కదా అంటూ 5 లీటర్ల పెట్రోల్ డబ్బాతో వాహనంలో వెళ్లిపోయారు.

# యూనివర్సల్ పాఠశాలలో దీపావళి వేడుకలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

పాలకుర్తి మండలంలోని యూనివర్సల్ పాఠశాలలో దీపావళి వేడుకలను పాఠశాల యాజమాన్యం ముందస్తుగా నిర్వహించింది. పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ నేతృత్వంలో విద్యార్థుల ప్రత్యేక అలంకరణలో అమ్మవారికి పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పనిచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# రాజన్న ఆలయంలో ఉద్యోగుల పదవీ విరమణ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న ఆలయ ఉద్యోగవర్గంలో పెద్దిరెడ్డి భూంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కొండం శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మంగమ్మ, స్వీపర్ నారవేని కిషన్ విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ సందర్భంగా వారిని ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలోని ఓపెన్ స్లాబ్ యందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మొదటగా అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. తదుపరి ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయాల శ్రీనివాస్, ఏఈవో లు శ్రావణ్, జయకుమారి, శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు సందర్భంగా రివ్యూ

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి సభ్యత్వ నమోదు సందర్భంగా రివ్యూ సమావేశాన్ని వేములవాడలో పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌ఛార్జి చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ ఘర్త సత్తయ్య, బాలరాజు, రేగుల సంతోష్ బాబు, జిల్లాలోని మండల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త.

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు బుధవారం దీపాలు వెలిగించి ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో పూలతో దీపం ఆకృతి చేసి దాని చుట్టూ దీపాలతో అలంకరించి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ చెడుపై మంచి గెలుపునకు సూచికగా దీపావళి జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. వాతావరణ కాలుష్యం జరగకుండా విద్యార్థులు ఇంటి వద్ద టపాసలు, బాణ సంచా కాల్చకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. వాతావరణ కాలుష్య నివారణ మనందరి బాధ్యతని అందరికీ తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.



మంథని వార్త

# అభివృద్ధిని చూసి తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు

**- ప్రజలు మరిచిపోయారని**
**ఉనికి కోసం ఆరాటం**
**- మండల కాంగ్రెస్ నాయకులు**

మంథని - ప్రభాతవార్త



గత పది సంవత్సరాలు జరుగని అభివృద్ధి కేవలం పదినెలల్లో మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో జరుగుతుండటంతో అభివృద్ధిని చూసి తట్టుకోలేక మాజీ జడ్పీచైర్మన్ పుట్ట మధు తమ నాయకునిపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అదేవిధంగా నియోజకవర్గం ప్రజలు తనను మరిచిపోయారని ఉనికోసం ఆరాటపడు తున్నాడని మండల కాంగ్రెస్ నాయకుడు అయిలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో వేలకోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని బిఆర్ఎస్ నాయకులు ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరిగాయని ఇంకా జరుగుతున్నాయని వారు అన్నారు. పది సంవత్సరాలు జరగని అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులకు దిమ్మతిరిగి పోతుందని ప్రజలు పుట్ట మధును ఏనాడో మరిచిపోయారని ఉనికి కోసం తమ నాయకునిపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని ఈ పద్ధతిని మానుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన సెగ్గం శైలజ విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు పోలీసు అధికారులతో మాట్లాడటం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అండగా ఉంటూ ప్రభుత్వ వరంగా ఆదుకునే విధంగా చూస్తానని భరోసా ఇచ్చాడని వారు తెలిపారు. విషయం తెలుసుకోకుండా పుట్ట మధు ఇష్టారీతిలో మాట్లాడటం సరికాదన్నారు. అదేవిధంగా ముత్తారం కస్తూరిబా పాఠశాల విద్యార్థినీలు స్వల్ప అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన మంత్రి వారిని ఆసుపత్రికి తరలించి వైద్యులతో మాట్లాడి చికిత్స చేయించాడని మెరుగైన చికిత్స కోసం ఇద్దరిని హైదరాబాద్‌కు పంపించారని వారు అన్నారు. రాత్రి నుండి ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రి వద్దనే ఉన్నారని వారు గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ మంథనిలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో డంపింగ్ యార్డును మాతాశిశు ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసి ఎంతో ఇబ్బంది పరిస్థితులు కల్పించారని కాంగ్రెస్ చైర్‌పర్సన్ రావటంతోనే డంపింగ్ యార్డును అటవీ ప్రాంతంలోకి తరలించామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో సెంట్రల్ డ్రైనేజీ సిస్టంను ఏర్పాటు చేయటం జరుగుందని కోట్లాది రూపాయల నిధులను మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో మున్సిపాలిటికి కేటాయించగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వారు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, నూకల బానయ్య, అయిలి శ్రీనివాస్,ఆజీంఖాన్, పోలు శివ, బూడిద శంకర్, గుండా రాజు, కుడుదుల వెంకన్న, దొరగొర్ల శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు

# రాజకీయ పబ్బం గడిపేందుకే మాట్లాడుతున్న పుట్ట మధూకర్

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**
**-ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు**
**మద్దెల రాజయ్య**

ముత్తారం, ప్రభాతవార్త.

ఏనాడూ విద్యార్థులను పట్టించుకోని మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ కేవలం రాజకీయ పబ్బం గడిపేందుకే ఇప్పుడు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముత్తారంలోని కస్తూర్బా కళాశాల పక్కన డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం వల్లనే మూడు రోజుల క్రితం అందులో ఉన్న చెత్తా చెదారాన్ని కాల్చడం కారణంగా దట్టమైన పొగలు వ్యాప్తించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు అస్వస్థతతకు గురైన విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్‌బాబు విద్యార్థులకు మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. మంథని నియోజక వర్గంలో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడుతూ మతి భ్రమించి మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. మంథని నియోజక వర్గంలో మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఇలాంటి నీచమైన మాటలు మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల



ఉపాధ్యక్షుడు బోడ రత్నాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు, మల్యాల రాజయ్య, తాటిపాముల శంకర్, సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జి కోల విజయ్, దాసరి చంద్రమౌళి, జక్కుల రమేష్, అల్లం సంపత్, అనుము రామస్వామి, గుడికొండాల్ రెడ్డి, చల్ల సది, వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలసాని రాజ్‌కుమార్, కుక్కల చంద్రమౌళి, చిందం సదానందం, తోడేటి శశి కుమార్, మేదర శేఖర్, రావల్లి లింగయ్య, అనవేన తిరుపతి, సాద స్వామి, బర్ల రాజు, సట్ల సతీష్, కంచం సంతు, తిర్రి శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాకర్లపల్లిలో డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారభం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టక పోవటంతో గ్రామప్రజల కోరిక మేరకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో గ్రామంలో బుధవారం పూడికతీత పనులు అధికారుల ద్వారా చేపట్టారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతో వర్షం పడితే మురికి నీరు ఇంటిలోకి వస్తున్నాయని గ్రామస్థులు మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో డ్రైనేజీ పూడిక తీత పనులు ప్రారంభించే చర్యలు తీసుకున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న మంత్రి శ్రీధర్‌బాబుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెండె రాజయ్య, కనవేన ఓదెలు, భాసర్ల శంకరయ్య, తన్నీరు లక్ష్మణ్, కనవేన కుమార్, ఆకుల మధూకర్, ఈసంపల్లి మహేందర్, ఎలగందుల రవి,వెంకటేష్, మంథని ఆశోక్, గుంటుకు గణేష్, కల్లకుర్తి మహేష్‌లతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండల మాల మహానాడు అధ్యక్షులుగా ఎలుక రాజు

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్‌లోని లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలోబుధవారం జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్ ప్రధానకార్యదర్శి ఎలుక అంజనేయులు రాష్ట్రప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ఆధ్వర్యంలో సమావేశంలో తిమ్మాపూర్ మండల మాల మహానాడు నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎలుక రాజు,ప్రధాన కార్యదర్శి కర్ర మణికంఠ, ఉపాధ్యక్షులుగాముల్కల రవి,దొంత తిరుపతి,లింగం కుమార్,ముల్కల రాజ్‌కుమార్,కోశాధికారులుగా బూరుగు అంజయ్య,గౌరవ అధ్యక్షులుగా బూడిద వినోద్,సలహాదారులుగా మామిడి అనిల్,సుంకె నరేందర్,సోషల్ మిడియా మండల కన్వీనర్‌గా ఎలుక శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా పురం బాబు,రొడ్డ రమేష్,గూడ కృష్ణ,,చెవుల తిరుపతి,పురం కిరణ్‌లను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులుమేడి వెంకటేష్,గంట శ్రీనివాస్,ఇరుకుల్ల యాదగిరి,దామెర సత్యం,నాయకులు గూడ కమలాకర్,దొంత కనకయ్య,అసాద శ్రీనివాస్,గొల్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు

**- కాల్వ శ్రీరాంపూర్ తహశీల్దార్ వకీల్**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త.



పౌర హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని కాల్వ శ్రీరాంపూర్ తహశీల్దార్ వకీల్ హెచ్చరించారు. మండలంలోని పందిళ్ల గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వకీల్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు ఎన్నో హక్కులను కల్పించడం జరిగిందని, ఈ హక్కుల ప్రతీ ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలోని ప్రజలు కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. దళితుల పట్ల వివక్ష చూపరాదని అన్నారు. దళితుల ఆలయాల్లోకి నిరాకరించి, రెండు గ్లాసుల విధానం పాటించిన, దళితులను అంటరాని వారిగా చూసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, గ్రామ ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి

**- ముత్తారం వ్యవసాయాధికారి అనూష**

ముత్తారం, ప్రభాతవార్త.

రానున్న 3, 4 రోజులు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున మండలంలోని రైతులు తమ వరి పొలం కోతలను వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనూష సూచించారు. నాలుగు రోజుల తరువాత వర్షాలు తగ్గు ముఖం పట్టాక కోతలను చేపట్టాలని తెలిపారు. ఇది వరకే వరి కోసిన రైతులు పొలం వద్దనే ధాన్యాన్ని టార్పాలిన్‌తో కప్పుకొని తడవకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో 3, 4 రోజుల తరువాత పొడి వాతావరణం వస్తుందని, కోతలు నిర్వహిస్తే వరి ధాన్యాన్ని నిర్దేశించి తేమ శాతం 17 వచ్చే వరకు ఆరబెట్టుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందని తెలిపారు. పచ్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే ధాన్యం తరుగుతో రైతాంగం నష్టపోయే అవకాశం ఉంటుందని, దీన్ని రైతులు గమనించాలని సూచించారు.

## అంటరానితనం రూపు మాపాలి

**మల్యాల సిఐ నీలం రవి**

పెగడపల్లి అక్టోబర్ 30, ప్రభాతవార్త :

మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో బుధవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల సిఐ నీలం రవి మాట్లాడుతూ అంటరానితం రూపు మాపాలని పౌరులందరు సమానులే అన్నారు. తారతమ్యబేధాలు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి కిరణ్, ఆర్ఐ జమున, కార్యదర్శి కిరణ్, నాయకులు కదారి తిరుపతి, చిందం తిరుపతి, మధుకర్, కారోబార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్లకు అందజేస్తున్న బిజెపి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ ),ప్రభాత వార్త:



సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తూ, దేశ సంపదను కార్పొరేట్లకు బిజెపి అందజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ మండల ప్రజా సంఘాల సమన్వయ కమిటి సమావేశం కొప్పుల శంకర్ అధ్యక్షతన ప్రతాప రెడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల పక్షాన కష్టజీవుల పక్షాన దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతున్నదని ఎర్రజెండానే అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించింది కమ్యూనిస్టు లేనన్నారు. స్విస్ బ్యాంక్ లో ఉన్న నల్లధనాన్ని బయటికి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని అన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటుతున్న పేదోడు సొంతింటి కలగానే మిగిలిపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికి అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు కదిరే రమేష్, ఎండి. అజ్జు, కొమురెల్లి మల్లు, మధునమ్మ, చంద్రయ్య, శ్రీకాంత్, ప్రతాప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంగ మహేందర్‌రెడ్డిని గెలిపించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త



పీఆర్డీయూ టీఎస్ బలపరిచిన కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమె ల్సీ అభ్యర్థి వంగ మహేం దర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలుపించాలని పీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు బోయినిపల్లి ఆనంద్‌రావు, యల్ల అమర్నాథ్‌రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, బాధ్యులు గంగాధర్, ప్రవీణ్, లింగారెడ్డి, శ్రీనివాస్, రత్నాకర్, రాజ్‌గోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## విప్ చిత్ర పటానికి పాలాభిషేకం

పెగడపల్లి అక్టోబర్ 30, ప్రభాతవార్త :



మండలంలోని ఏడూమోటలపల్లి తండ నుండి పెగడపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 2కోట్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు నాయకులు బుధవారం ఏడూమోటలపల్లి తండలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవినాయక్, నాయకులు మందపెల్లి అంజయ్యా, కడారి తిరుపతి, కట్ల శ్రీనివాస్, చాట్ల ప్రశాంత్, బొడ్డు రమేష్, అంజి నాయక్, లింగంపెల్లి మహేష్, శ్యాంసుందర్ రెడ్డి, రాజేశం నాయక్, మ్యాక తిరుపతి రెడ్డి, తాటికొండ రాజిరెడ్డి, సలేందుల రాజయ్యా, తిరుమల్ రెడ్డి, ఈరవేణి తిరుపతి, బక్క నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో దీపావళి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ దుంపటి అంజలిశ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో దీపాలతో, రంగురంగు పువ్వులతో అందంగా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అంజలిశ్రీనివాస్ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థులకు అవగాహన

బుగ్గారం,ప్రభాతవార్త :



అక్టోబర్ బుగ్గారం మండలం వెల్గొండ గ్రామం ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు విద్యార్థులకు వివిద రకాల ఆహార పదార్థాల తయారీపై అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడుతుందని పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్‌రావు,ప్రధాన కార్యదర్శి అమర్నాథ్‌రెడ్డిలు అభిప్రాయపడ్డారు.వెల్గొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు సుమారు వంద రకాల ఆహార పదార్థాలను ఇంటి వద్ద తయారు చేసుకొని పాఠవాల ఆవరణలో ప్రదర్శించారు.ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఫుడ్ పెస్టివల్ కార్యక్రమం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో ఉత్సా హం ఏర్పడుతుందన్నారు.కాగా విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థాలను గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానిక ప్రైవేట్ పాఠశాలల బాల బాలికలు తిలకించి ఆహార పదార్థాలను కొనుగోలు చేసి రుచి చూసి అభినందించారు.రుచికరమైన ఆహార పదార్థాలు తయారుచేసిన విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి,కుమార్,సిఆర్‌పి పురుషోత్తం,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా సర్దార్ రవీందర్ సింగ్ ని గెలిపించండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ ),ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో పట్టభద్రుల అందరూ రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు పోరాట యోధులు సర్దార్ రవీందర్ సింగ్ ని ఎమ్మెల్సీ గెలిపించి పట్టం కట్టాలని శాతవాహన జెఏసి చైర్మన్ చెన్నమల్ల చైతన్య కోరారు. ఆదిలాబాద్ - కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ జిల్లా పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకోవాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతులైన పట్టభద్రులు ప్రజల కోసం విద్యార్థి, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన పోరాట యోధుడు సర్దార్ రవీందర్ సింగ్ కి మద్దతు తెలిపే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరం అరుణ్ కుమార్, బండ అశోక్, నైతం మహేష్, కొత్తకొండ శ్రావణ్, సిద్ధు అరవింద్, సుద్దేట్, సన్ని, శివ, పవన్ సాయి నాయక్, అమరేష్, రవి, మహేష్, అరుణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా పరిషత సీఈఓ నరేందర్ అన్నారు. పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్యూమరేషన్‌లు, సూపర్ వైజర్‌ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామంలోనివాసముండే ప్రతి కుటుంబంను పరిగణలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల విషయాలపై సంపూర్ణ సర్వే చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడిఓలు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, ఎంఈఓ సురేందరే కుమార్, ఏఈ అలివేణి, ఎంపిఓ ఫయాజ్ తదితరులున్నారు.

## పెద్దపల్లి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 29, 32 వార్డులల్లో బుధవారం టియుఎఫ్ఐడిసి ప్యాకేజీ నెంబర్ 02 ద్వారా 33,50,000 రూపాయల నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. పెద్దపల్లి పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సెలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్డులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:




మండల పరిధిలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదవుతున్న సీఎస్ ఈ విద్యార్డులకు టాస్క్ ఆద్వర్యంలో నిర్వహించిన డాటా బేస్ మేనేజ్‌మెంట్ యూజింగ్ సీక్వెల్ అనే అంశం పై మూడు రోజలు శిక్షణ కార్యక్రమం ముగిసిందని కళాశాల చైర్మన్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ శ్రీనివాస్‌మాట్లాడుతూ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగా పొందాలంటే మారుతున్న టెక్నాలాజీకి అనుగుణంగా విద్యార్డులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, అందుకుగాను ఇలాంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపుతాయని, పది సంవత్సరాల్లో మరిన్ని మార్పులు వస్తాయని, ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్డులు సిద్దంగా ఉండాలని అన్నారు. అనంతరం టాస్క్ ట్రైనర్ స్వప్న ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి. హెచ్. శ్రీనివాస్, సీఎస్ఈ విభాగాధిపతి యన్. చంద్రమౌళి, డా. శ్రీకాంత్‌రెడ్డి అద్యాపకులు, విద్యార్డులు తదితరులు పాల్గోన్నారు.

## అత్యాచార ఘటనలో పదేళ్ల జైలు శిక్ష

**- నిందితునికి 50వేల జరిమానా**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అత్యాచార ఘటనలో నిందితునికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు 50వేల రూపాయల జరిమానాను జడ్జి నీరజ విధించారు. 2017వ సంవత్సరంలో ఎస్సీ బాధితురాలును నమ్మించి అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గొల్లపల్లి గ్రామానికి చెందిన చెక్కల హరీష్ కుమార్ అలియాస్ చింటూకు కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు తీర్పు ఇచ్చినటుల పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ రావు పేర్కొన్నారు. కేసలుఓ పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టి నిందితునికి శిక్ష పడే విధంగా బాదితురాలికి న్యాయం చేశారు.

## దళితబంధు పేరుతో.. లక్షలాది రూపాయలు వసూళ్లు చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వెంటనే తిరిగి చెల్లించాలి.. మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

దళితబంధు పథకంలో 10 లక్షల రూపాయలు ఇప్పిస్తామని, నిరుపేద దళితులకు అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి, ఆశలు చూపి, మొదటి విడుత, రెండోవ విడుత అంటూ లక్షలాది రూపాయలు వసూళ్లు చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్షణమే ప్రజల నుండి తీసుకున్న లక్షలాది రూపాయలను వెంటనే తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో ప్రజాకోర్టులో పైసలు వసూలు చేయడం జరుగుతుందని, భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ బుధవారం విలేకరులకు పంపిన ఒక లేఖలో హెచ్చరించారు. లక్షలాది రూపాయలు తీసుకుని, ప్రజలను మోసం చేసి, ఇబ్బందులకు గురి చేసిన రాజకీయ బ్రోకర్స్‌లారా.. కబర్దార్ ఇప్పటికైన తమ పద్ధతిని మార్చుకుని, ప్రజల దగ్గర తీసుకున్న తిరిగి ప్రజలకు ఇవ్వాలని జగన్ తన లేఖలో హెచ్చరించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం జెడ్పిటిసి మండల రాజిరెడ్డి, మార్క రాంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, మాజీ జెడ్పిటిసి భర్త లింగమల్ల దుర్గయ్య, మాజీ ఎంపిపి భర్త రత్నం, సడవలి పిసిసి మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్, మాజీ జెడ్పి చైర్మన్ జక్కు శ్రీవర్షిణి భర్త రాకేష్, భూపెల్లి రాజు, మహాదేవ్‌పూర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పలిమెల

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, మలహాల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లి హరి బాబులు దళితబంధు పథకంలో సొమ్ము ఇప్పిస్తామంటూ ప్రజల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని, ఇవ్వని యెడల ప్రజల చేతిలో శిక్ష తప్పదని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకం ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూళ్లు చేసిన వారిని, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామంటూ లక్షల రూపాయలు వసూళ్లు చేసిన వారిపై విచారణ మావోయిస్టు పార్టీ జరుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. దళితులను మోసం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని, మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ ఇటీవల హెచ్చరికలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
29/10/2024
బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో మోసం చేసిన రాజకీయ నాయకులారా ఖబడ్దార్
జగన్
అధికార ప్రతినిధి

## మిస్సింగ్, అసహజ మరణాల కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- పారదర్శకతతో ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో చేసి నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలి**

**- రామగుండం పోలీస్ కమిసనర్ ఎం.శ్రీనివాస్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త :*

మిస్సింగ్, అసహజ మరణాల కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ కేసుల గురించి డిసిపి, ఎసిపి, సిఐల స్థాయిలో రివ్యూ చేసి త్వరితగతిన పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి, ఎసిపి, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్షించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందిస్తే ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి వివరాలతో కూడిన ఫోటోను అన్ని పోలీస స్టేషన్లకు పంపించి సంబంధిత వెబ్ సైట్‌లో పొందుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా అసహజ మరణాలను దర్యాప్తు చేసేటప్పుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. పారదర్శకతతో ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో చేసి నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలని సూచించారు. త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్‌బిడబ్ల్యూఎస్ ఎగ్జిక్యూట్ చేయాలని, మొదట కమిషనరేట్ పరిధిలోని రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్‌లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూస్‌ను విబజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు. ఈ ఆన్‌లైన్ జూమ్ మీటింగ్‌లో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డిసిపి సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎసిపి సిసిఎస్ వెంకటస్వామి, కమిషనరేట్ పరిధిలోని ఎసిపిలు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్, ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాం ప్రసాద్, ఆర్ఐ దామోదర్, సంపత్ తదితరులున్నారు.



## ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా మిల్లులో ధాన్యం దించుకోవాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా మిల్లులో ధాన్యం దించుకోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మిల్లు యజమాన్యులకు అదేశించారు. సమీకృత కార్యాలయంలో రైస్ మిల్లుల యజమాన్యులతో సమీక్ష సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ నిర్వహించారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు,బ్యాంక్ గ్యారంటి,టెస్ట్ మిల్లింగ్ బియ్యం అందించే గడువు బ్యాగుల సమస్య పరిష్కరించాలని మిల్లర్లు కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యాం జిల్లాలో ఇప్పటిదాక 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంబించామని



తెలిపారు. అవసరం మేరకు కేంద్రాలు ప్రారంభం అవ్వుతాయని అన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. రైతుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని రైస్ మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డిఎస్‌వో వసంత లక్ష్మి,మేనేజర్ రజిత, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్స్... గుర్తించిన పోలీసులు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

చొప్పదండి ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని ఎంతో కృషి చేసి గుర్తించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు బెదిరింపులు వచ్చిన ఫోన్ నంబర్ ఆధారంగా విచారణ మొదలుపెట్టామని, పోలీసులకు అందుబాటులో వున్న సైబర్ టెక్నాలజీ ఆధారంగా ఆది విదేశాలకు సంబంధించినదిగా గుర్తించామని అట్టి నెంబర్‌కి ముంగా వచ్చే కోడ్ గురించి తెలుసుకోగా అది అండన్‌లో వున్న వ్యక్తిదని తెలిసిందని, పిదప ఆ ఫోన్ నెంబర్ ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీలు తెలుసుకుని పరిశీలించామని వాటి ద్వారా ఆ వ్యక్తి యొక్క పాస్ పోర్ట్ నెంబర్ కనుకోగలిగామాని, పాస్ పోర్ట్ ఆధారంగా హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో గల వారి ఇంటి ఆడ్రస్ గుర్తించామని ఒక స్పెషల్ టీంని అక్కడకి పంపించి అతడే నిందితుడని గుర్తించి, ప్రస్తుతం అతను అండన్‌లో ఉన్నట్లు నిర్ధారించుకున్నామని వారి కుటుంబ సభ్యుల ఆధారంగా అతని పూర్తి వివరాలు సేకరించామని ఏసీపీ వెంకటరమణ తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా వారికి భరోసా కల్పించాలని ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ని సంప్రదించాలని అన్నారు.గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని ఆసాంఘిక కార్యకలపాలు ఎక్కడైనా జరిగినట్టు






తెలిస్తే ప్రజలు తమ బాద్యతగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్,బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పనిచేస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేషుగ్గా ఉందని అన్నారు.పెండింగ్ కేసుల గురించి రివ్యూ చేశారు.పోలీస్‌స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌లను పిటిషన్ మేనేజ్మెంట్‌లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు.రిసెప్షనిస్ట్‌గా ప్రతి ధరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ,అదే విధంగా ఫైల్స్,క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డు రూం,రైటర్‌రూం అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచిం చారు.సిబ్బందికి ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘుచందర్,ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు సతీష్,ఉమాసాగర్,శ్రీధర్‌రెడ్డి,మహేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ లో ముందస్తు దీపావళి వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్,రత్నాపూర్ పరిధిలోని కాకతీయ పాఠశాలలో బుధవారం ముందస్తుగా దీపావళి వేడుకలు చిన్నారులతో కలిసి నిర్వహించారు.విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులను వేసి దీపాలను వెలిగించి ఆటపాటలతో సందడిగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెలిశోజు శ్రీధర్ చిన్నారులతో కలిసి కాకర్స్ కాల్చి పండుగ ఉత్సాహాన్ని నింపారు.అనంతరం వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా తర తరాలుగా దీపావళి పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.




# ఏజెన్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలి

గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని నాన్ ట్రైబల్స్ కమిటీ గూడూరు మండలశాఖ కన్వీనర్ కత్తి స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం స్థానిక తహసిల్దార స్వేతకు కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కత్తి స్వామి మాట్లాడుతూ గూడూరుతో పాటు ఇతర ఏజెన్సీ గ్రామాల్లో ఏజెన్సీ చట్టాలు అమలు కాకముందు నుండే నివసిస్తున్న బిసి ఎస్సీ ఓసి మైనారిటీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటి చేసే అవకాశం లేకుండా పోయిందని, రాజ్యాంగం కల్పించిన క్లాజ్ 5, 6వ షెడ్యూలులో గిరిజనేతరులకు కూడా హక్కులు పొందుపరచబడిఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పరచి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అవకాశం గిరిజనేతరులకు కల్పించాలని, గిరిజనులతో పాటు సమాన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ అంశాలన్నింటినీ తమ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు మెరెడ్డి సురేందర్, కల్యాని వేణుమాధవరెడ్డి, పాండవుల మల్లయ్య, నూకల ఉపేందర్, రూపురెడ్డి వవెంకట్‌రెడ్డి, పడాల నాగరాజు, ఎండి కరీం, వల్లపు శ్రీనివాస్, కుందె కిషన్ పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి

గూడూరు/కేసముద్రం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

పట్టణ, గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, జర్నలిస్టు హౌజ్‌సైట్స్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర సభ్యుడు బండి సంపత్‌కుమార్ అన్నారు. గూడూరు, కేసముద్రం మండలాల్లో బుధవారం వారు పర్యటించి ఆయా మండలాలకు చెందిన జర్నలిస్టుల నుండి ఇళ్ల స్థలాల కొరకు నిర్దేశిత ధరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ది కొరకు టియుడబ్ల్యుజె కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలుతో పాటు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నుండి ఇళ్ల స్థలాల మంజూరు కొరకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జర్నలిస్టులకు తీపి కబురు అందే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా గూడూరు టియుడబ్ల్యుజె మండల కమిటీ ఆధ్వర్యంలో బండి సంపత్‌కుమార్, చిత్తనూరి శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీహరిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కమిటీ అధ్యక్షుడు గుర్రపు యాకాంబరంతో పాటు పలువురు కమిటీ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలం మార్చాలి

కేసముద్రం, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని మార్చాలని విలేజ కేసముద్రంలోని చైతన్యనగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా మంజూరైన సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని కేటాయించారని, అయితే రానున్న కాలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు తహసిల్ కార్యాలయ ప్రాంగణం ఉపయోగపడే అవకాశం ఉందని అన్నారు. తహసిల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఇక్కడ సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడమే కాకుండా తమ కాలనీ వాసులు కూడా దీని వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నూతన సబ్‌స్టేషన్‌ను తహసిల్ కార్యాలయ ఆవరణలో కాకుండా వేరేచోట నిర్మించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి, టిఎంఆర్పీఎస్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ, పొలెపాక శంకర్, కొమ్ము రాహుల్, డిఎస్‌పి మండల అధ్యక్షుడు కొమ్ము రామకృష్ణ, బీర్రు సాంబయ్య, మురళి, శ్రీను, నవీన్, ప్రేమ్, సతీష్, యాకయ్య, నాగయ్య, భరత్, కళ్యాణ్ పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్‌షిప్పులు విడుదల చేయాలి

గూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

విద్యార్థులకు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రియంబర్స్‌మెంట్ మెత్తాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు బుధవారం గూడూరులో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.6200 కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, ఇందు కొరకు ప్రభుత్వం తగిన బడ్జెట్‌ను కేటాయించకుండా మాటలతో కాలయాపన చేస్తున్నదన్నారు. ఫలితంగా నిరుపేద విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు చెల్లించే మెస్ చార్జీలను నెలకు రూ.2500లు, కాస్మోటిక్ చార్జీలను రూ.500 వరకు పెంచాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేసారు.

# మ్యూజికల్ బాస్ బ్యాండ్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని మేదరబస్తీలో ఏర్పాటు చేసిన మ్యూజికల్ బాస్ బ్యాండ్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మహంకాళి స్వామి, అధ్యక్షులుగా సిహెచ్.సదానందం, ఉపాధ్యక్షులుగా ఎండి.అక్తర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఎండి.మోదీన్, సహాయ కార్యదర్శిగా ఎండి.మహ్మద్, కోశాధికారిగా సతీష్, సహాయ కార్యదర్శిగా ఎండి.రఫీలాల్, మహమ్మద్, కార్యవర్గ సభ్యులుగా ఎండి.షర్ఫుద్దీ, ఎండి.ఫరీద్, ఎండిరాజ్ మహమ్మద్, సిహెచ్.శంకర్, సిహెచ్.గట్టయ్య, ఎం.వేణు, ఎండి.సరస్వర , ఎండి సోహెబ్‌బసాన్, ఎండి.అస్లాం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు గల్ల రమేష్, ఎండి.ముస్తాఫా, బాలరాజ్‌కుమార్, దూళికట్ట సతీష్, దశరథం తదితరులున్నారు.

# రైల్వే ఆస్తుల పరిరక్షణే ఆర్‌పిఎఫ్ ప్రధాన లక్ష్యం

- ఆర్‌పిఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శదాన్ జెబ్ ఖాన్

గోదావరిఖని, ప్రభాతవార్త.




రైల్వే ఆస్తుల పరిరక్షణే ఆర్‌పిఎఫ్ ప్రధాన లక్ష్యమని ఆర్‌పిఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శదాన్ జెబ్ ఖాన్ అన్నారు. బుధవారం డిఐజి రామగుండం పట్టణంలోని ఆర్‌పిఎఫ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి మాట్లాడారు. ఆర్‌పిఎఫ్ ప్రయాణికుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైళ్లలో నిషేధిత వస్తువులు, పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైళ్లలో మహిళల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నేరాలు తగ్గించేందుకు ప్రయాణికుల భద్రత కోసం రైళ్లలో సిసి కెమరాలు అమర్చనున్నట్లు తెలిపారు. అనంతరం రికార్డులు తనిఖీ చేసి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ కమిషనర్ సుభాష్, సిఐ బుర్ర సురేష్ గౌడ్, ఎస్ఐ క్రాంతి, ఎఎస్ఐలు శేఖర్ రెడ్డి, సుభాష్, ఆర్‌ఫిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోధికులకు జీవిత సాఫల్య పురస్కారం ధరఖాస్తుకు నవంబర్ 15 ఆఖరు తేది

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ టాస్కా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వయోధికుల సంక్షేమం, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల నిర్వహణలో సేవలు అందించడం,సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విశిష్ట వయోధికులకు జీవితకాల సాఫల్యం పురస్కారంను టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహరావు ఆధ్వర్యంలో రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి సీతక్క,ఎమ్మెల్సీ కోదండ రాం చేతుల మీదుగా ఇచ్చి సత్కరించడం జరుపబడునని ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ పురస్కారాలకు అర్హులైన వారు తగు సేవల ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లు,తదితర పూర్తి వివరాలతో తమ ధరఖాస్తును నవంబర్ 15 లోగా ఇంటి నెంబర్ 1-5-54 జై సంతోషి నగర్,స్ట్రీట్ నెంబర్,8 హబ్సిగూడ,హైదరాబాద్ 500007 అడ్రెస్‌కు పంపగలరని కోరారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 11న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో జీవిత కాల సాఫల్య పురస్కారం ఇచ్చి సత్కరించనున్నట్లు తెలిపారు.ఇతర వివరాలకు 8074809095 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.